TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 118 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, మార్చి 29, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## మన తలరాతలు మార్చే ఎన్నికలు ఇవి



- మన భవిష్యత్ కోసం..మంచిని చూసి ఓటేయాలి
- గతంలో ఇలా అభివృద్ధి జరిగిందా గమనించండి
- నాకన్నా వయసులో పెద్దాయన..ఇలా చేయగలిగారా?
- 58 నెలలుగా బటన్ నొక్కుతూనే ఉన్నా
- ఎర్రగుంట్లలోనే 93 శాతం మందికి సంక్షేమం అందించా
- చంద్రబాబు, పవన్‌లపై విరుచుకుపడ్డ సిఎం జగన్
- రెండోరోజు మేమంతా సిద్ధం సభతో ఎర్రగుంట్లలో పర్యటన




నంద్యాల,మార్చి 28(పీపుల్స్ మోటివేషన్) :

అక్కాచెలెమ్మల ముఖాల్లో సంతోషం నింపేందుకు, పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు గత 58 నెలల కాలంలో తాను బటన్‌లు నొక్కి.. నేరుగా అకౌంట్‌లలో నగదు జమ చేస్తున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేపట్టిన ఆయన రెండో రోజైన గురువారం ఉదయం ఎర్రగుంట్లలో ప్రజలు, మేధావులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు.

2

## జేఈఈ మెయిన్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు

- ఏప్రిల్ 4న ప్రారంభమై ఏప్రిల్ 12వరకు పరీక్షలు

**న్యూఢిల్లీ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జేఈఈ మెయిన్ 202 సెషన్ 2 పరీక్షల తేదీలను మరోసారి సవరించింది. తాజాగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం.. జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఏప్రిల్ 4న ప్రారంభమై ఏప్రిల్ 12న ముగుస్తాయని తెలిపింది. జేఈఈ మెయిన్ 2024 సెషన్ 2 కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కొత్త పరీక్షల తేదీల షెడ్యూల్ ను వెబ్ సైట్ లో చూడవచ్చు. తొలుత పరీక్షల షెడ్యూల్ ను విడుదల చేసినప్పుడు ఏప్రిల్ 1 నుంచి 15 మధ్య పరీక్షలు జరుగుతాయని పేర్కొన్న ఎన్టీఏ.. ఆ తర్వాత ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. బోర్డు పరీక్షల కారణంగా.. తాజాగా ఆ షెడ్యూల్ లో స్వల్ప మార్పు చేసింది.తాజా షెడ్యూల్ ప్రకారం.. %జీజుజు% మెయిన్ ఏప్రిల్ 2024 సెషన్ పేపర్ 1 (%దీ.జు./దీ.ువఎష్ట్ర%) పరీక్ష ఏప్రిల్ 4, 5, 6, 8, 9 తేదీల్లో జరగనుంది. పేపర్ 2 పరీక్ష ఏప్రిల్ 12న నిర్వహించనున్నారు. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి షిఫ్టు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో షిఫ్టు పరీక్షలు జరుగుతాయి. పేపర్ 2 పరీక్ష మాత్రం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకే నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12న.. పేపర్ 2%ూ (దీ. ూతీఎష్ట్ర%), పేపర్ 2%దీ (దీ.ూశ్రీఖఅఅఅస్త్ర%), పేపర్ 2%ూ ఱ 2దీ (దీ.ూతీఎష్ట్ర ఱ దీ%. ప్లానింగ్ రెండూ) మొదటి షిఫ్ట్‌లో ఉదయం 9:00 నుండి 12:30 వరకు నిర్వహించబడతాయి.


## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746


## ఎపిలో ఎన్నికల అక్రమాలపై నజర్

**ముగ్గరు ప్రత్యేక పరిశీలకుల నియామకం**

**అమరావతి, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా చూసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఏపీకి ముగ్గురు ప్రత్యేక పరిశీలక అధికారులను నియమించింది. ఈ మేరకు ఈసీ కీలక ఉత్తర్వులను జారీ చేసింది. 1987 బ్యాచ్‌కి చెందిన రిటైర్డు ఐఏఎస్ అధికారి రామ్మోహన్ మిశ్రాను స్పెషల్ జనరల్ అబ్జర్వర్‌గా, అలాగే 1984 బ్యాచ్‌కి చెందిన రిటైర్డు ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రాను స్పెషల్ పోలీస్ అబ్జర్వర్‌గా కేటాయించింది. వీరిద్దరితో పాటు 1983 బ్యాచ్‌కి చెందిన రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి నీనానిగమ్‌ను స్పెషల్ ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్ సెల్ అబ్జర్వర్‌గా నియమిస్తూ ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ముగ్గురు ప్రత్యేక పరిశీలకులు గురువారం భారత ఎన్నికల సంఘం కార్యాలయంలో జరిగే సమావేశానికి రావాలని ఈసీ ఆదేశించింది. ఈ ముగ్గురు అధికారులు వచ్చే వారం నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్రంలో చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను ఈ అధికారులు పరిశీలిస్తారు. ఎన్నికల నిర్వహణలో ఈసీ మార్గదర్శకాలను పటిష్ఠంగా అమలు పరిచే అంశంపై అధికారులు దృష్టి పెట్టనున్నారు. ఏపీ సరిహద్దు ప్రాంతాలు, సమస్యాత్మకమైన ప్రాంతాలతో పాటు ఓటర్లను ఆకర్షించే, ప్రేరేపించే తాయిలాల నియంత్రణపై కూడా వీరు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు.

## మార్చి మాసాంతంలో.. సూరీడి ప్రతాపం

**వడగాలులు వచ్చే ఛాన్స్**

**9 రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం**

**హైదరాబాద్, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

దేశంలో మార్చి ఆఖరి వారంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పరిస్థితులున్నాయి. వడగాలులకూ అవకాశాలున్నాయి. గతంలో మహారాష్ట్ర, బిహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనే మార్చి నెలలో 40 డిగ్రీలు నమోదయ్యేవి. ప్రస్తుతం దేశమంతటా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఆ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా సహా మొత్తం 9 రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశాలు కొంతమేర ఉన్నాయి. ఈ విషయాన్ని అమెరికా శాస్త్రవేత్తల బృందం '÷-లకైమేట్ సెంట్రల్' వెల్లడించింది. ఈ బృందం 1970 నుంచి ఇప్పటివరకు భారతదేశంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతల తీరుతెన్నుల్ని విశ్లేషించింది. దీని ప్రకారం.. ఉత్తర భారతం సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఉత్తరాదిలో శీతాకాలంలోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 1970లతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో 2.8, మిజోరంలో 1.9 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దేశంలోని 51 నగరాల్లో మార్చి ఆఖరి వారంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరే అవకాశాలున్నాయని అమెరికా శాస్త్రవేత్తల బృందం పేర్కొంది. సాధారణంగా మార్చి నెలలో వడగాలులు రావడం చాలా అరుదు అని '÷-లకైమేట్ సెంట్రల్' ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆండ్యూ పర్షింగ్ పేర్కొన్నారు. అయితే గ్లోబల్ వార్మింగ్ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం మార్చిలోనూ వడగాలులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈసారి ఈ నెల ఆఖరి వారంలోనూ వడగాలులు వచ్చే అవకాశం ఉందన్నారు. వేసవి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజలు తగిన విధంగా సిద్ధం కావాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో పెరుగుదల, వడగాలులకు వాతావరణ పరిస్థితుల్లో మార్పులే కారణం. కర్బన ఉద్గారాలతో వాతావరణం వేడెక్కుతోంది. దేశంలో సగటు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పట్టణాలు, నగరాలు పెరగడం, వేగవంతమైన పారిశ్రామికీకరణ, కాలుష్య ఉద్గారాలు అధికం కావడం ఇందుకు కారణాలు. వాతావరణాన్ని చల్లబరచడమే సమస్యకు పరిష్కారం. ఇందుకోసం పచ్చదనం పెరగాలి. పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించాల్సి ఉంది.




## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

A.P. OPEN SCHOOL SOCIETY

అర్హులు : గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మన తలరాతలు మార్చే ఎన్నికలు ఇవి









- మన భవిష్యత్ కోసం..మంచిని చూసి ఓటేయాలి
- గతంలో ఇలా అభివృద్ధి జరిగిందా గమనించండి
- నాకన్నా వయసులో పెద్దాయన..ఇలా చేయగలిగారా?
- 58 నెలలుగా బటన్ నొక్కుతూనే ఉన్నా
- ఎర్రగుంట్లలోనే 93 శాతం మందికి సంక్షేమం అందించా
- చంద్రబాబు, పవన్‌లపై విరుచుకుపడ్డ సింఎం జగన్
- రెండోరోజు మేమంతా సిద్ధం సభతో ఎర్రగుంట్లలో పర్యటన

**నంద్యాల, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

అక్కాచెలెమ్మల ముఖాల్లో సంతోషం నింపేందుకు, పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు గత 58 నెలల కాలంలో తాను బటన్‌లు నొక్కి.. నేరుగా అకౌంట్‌లలో నగదు జమ చేస్తున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర చేపట్టిన ఆయన రెండో రోజైన గురువారం ఉదయం ఎర్రగుంట్లలో ప్రజలు, మేధావులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. నా కంటే ముందు చాలామంది సీఎంలుగా చేశారు. నా కన్నా వయసు, అనుభవం ఉన్న వ్యక్తులు ముఖ్యమంత్రులుగా చేశారు. నా కంటే ముందు 75 ఏళ్ల వయసున్న ఓ ముసలాయన కూడా పరిపాలన చేశాడు. వయసులో నేను చాలా చిన్నోడిని. ఈ చిన్నోడిగా అడుగుతున్నా.. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆ వ్యక్తి అనుభవం మీ జీవితాలు మార్చిందా?. ఆలోచన చేయండి.. ఈ మార్పు కొనసాగడం ఎంత అవసరమో ఆలోచన చేయండి అని సీఎం జగన్ ఎర్రగుంట్ల ప్రజలను కోరారు. ఎక్కడా లంచాలు, ఎక్కడా వివక్ష లేవు. ఏ పార్టీ అని చూడకుండా.. అర్హత ఉంటే చాలూ సంక్షేమ పథకాలు అందిస్తూ వచ్చామని అన్నారు. ప్రభుత్వ పథకాలతో కేవలం ఒక్క ఎర్రగుంట్లలోనే 93 శాతం మంది లబ్ది పొందారని సీఎం జగన్ వివరించారు. ఈ సందర్భంగా.. వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని స్వయంగా ఆయన గణాంకాలతో వివరించారు. అమ్మ ఒడి కింద ఒక్క ఎర్రగుంట్లలో 1,043 మంది తల్లులకు లబ్ది చేకూరింది.. రూ. 4.69 కోట్లు అందించారని అన్నారు. వైఎస్సార్ ఆసరా ద్వారా రూ. 3 కోట్లకు పైగా అందించారు. ర్రగుంట్లలో ఆరోగ్యశ్రీ కింద రూ. 2 కోట్లకుపైగా అందించారు. ఎర్రగుంట్లలో 1,496 ఇళ్లకుగానూ 1391 ఇళ్లకు లబ్ది చేకూరింది. ఎర్రగుంట్లలో చేదోడు కింద రూ. 31.20 లక్షలు అందించారు. మొత్తంగా ఎర్రగుంట్లకు ఈ 58 నెలల కాలంలో రూ. 48.74 కోట్లు అందించారు. ఇలా ఎర్రగుంట్లలో 93.06 శాతం మందికి సంక్షేమం అందిందని వివరించారు.గతంలో ఎన్నడూ జరగని విధంగా గ్రామాలు బాగుపడ్డాయి. ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు నాడు-నేడుతో మారిపోయాయి. మీ బిడ్డ పాలనలో మార్పు ఏ స్థాయిలో జరిగిందో ఆలోచించండి. ఇవి మన తలరాతలు మార్చే ఎన్నికలు. మన భవిష్యత్తు కోసం ఓటేయాలి. జరిగిన మంచిని చూసి ఓటేయండని సీఎం జగన్ ఎర్రగుంట్ల ప్రజల్ని కోరారు. ఇలా గత ఐదేళ్లు తాను చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఆ గ్రామంలో సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన నిధుల చిట్టా విప్పారు. అదే టైంలో టీడీపీ, జనసేనపై విమర్శలు చేశారు. తాను ఐదేళ్లుగా ప్రజల ముఖాల్లో ఆనందం కోసం బటన్స్ నొక్కుతూ ఉన్నాని దాని వల్ల గ్రామాల్లో వచ్చిన మార్పును గమనించాలని కోరారు. ఎక్కడా లంచాలకు, రికమండేషన్స్‌కు తావులేకుండా నేరుగా మీ అకౌంట్స్‌లోకి ఇంటికే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని విషయాన్ని గుర్తించాలన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేదని కాదన్న జగన్... లంచాలు, అనుచరులకు మాత్రమే లబ్ది జరిగేదన్నారు. తన కంటే ముందు చాలా మంది సీఎంలుగా పని చేశారని... సీనియర్ అని చెప్పుకునే ఓ వ్యక్తి తీసుకొచ్చిన మార్పు ఏమైనా ఉందా అనిప్రశ్నించారు. చంద్రబాబు పేరు చెప్పకుండానే ముసలాయన అంటూ విమర్శలు చేశారు. తాను చిన్న పిల్లోడిగా చాలా మార్పు తీసుకొచ్చానని వివరించారు. మళ్లీ ఆశీర్వదిస్తే దీన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు. జరిగిన మంచిని చూసి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎఫ్-16 విమానాలను కూల్చేస్తాం

**నాటో దేశాలకు పుతిన్ హెచ్చరిక**

**న్యూఢిల్లీ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

రష్యా అధ్యక్షుడు పుతిన్ నాటో దేశాలను హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు ఫైటర్ జెట్-16 విమానాలను అందజేస్తే మాత్రం వాటిని ఎట్టి పరిస్థితులో కూల్చి వేస్తామని స్పష్టం చేశారు. బుధవారం ట్వెర్ రీజియన్‌లోని మిలిటరీ పైలట్‌లతో జరిగిన సమావేశంలో, పొరుగు దేశాలలోని ఎయిర్‌ఫీల్డ్‌ల నుంచి రష్యన్ దళాలకు వ్యతిరేకంగా ఎఫ్16 లను ఉపయోగించే ఏదైనా ప్రయత్నం చేస్తే తమ దగ్గర సమాధానం ఉండదని హెచ్చరించారు. ఇప్పటివరకు తాము యుద్ధ ట్యాంకులు, సాయుధ వాహనాలు, మల్టీ లాంచ్ రాకెట్ వ్యవస్థలు సహా ఇతర పరికరాలను నాశనం చేసినట్లే ఎఫ్-16 విమానాలను కూడా కూల్చి వేస్తామని స్పష్టం చేశారు. ఎఫ్-16 యుద్ధ విమానాలు అణ్వాయుధాలను మోసుకెళ్లగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని పుతిన్ తెలిపారు. బుధవారం ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి డిమిట్రో కులేబా కొన్ని నెలల్లో ఎఫ్-16 విమానాలు తమ దేశానికి చేరుకోనున్నాయని తెలిపారు. డిమిట్రో కులేబా వ్యాఖ్యలు చేసిన కొద్దిసేపటికే పుతిన్ స్పందించడం గమనార్హం. రష్యాతో రెండేళ్ళుగా ఎడతెగని సంఘర్షణలో నిమగ్నమైన ఉక్రెయిన్, దాని వైమానిక దళంలో చాలా భాగాన్ని కోల్పోయింది. %ఖూ% నుంచి ఎఫ్-16ల కొనుగోలును స్థిరంగా కొనసాగించారు. బెల్జియం, డెన్మార్క్, నార్వే, నెదర్లాండ్స్‌తో సహా అనేక దేశాలు %ఖీ%-16లను విరాళంగా అందించడం ద్వారా తమ సహాయాన్ని అందించడానికి ముందుకొచ్చాయి. అదనంగా, అధునాతన విమానాలను సమర్థవంతంగా ఆపరేట్ చేయడానికి ఉక్రేనియన్ పైలట్‌లకు శిక్షణ ఇవ్వడంలో దేశాల కూటమి సహాయం చేస్తుంది. ఈ తరుణంలో పుతిన్ చేసిన హెచ్చరికలను నాటో దేశాలను ఏ మేరకు పట్టించుకుంటాయనేది వేచి చూడాల్సిందే.

## రాజకీయ ఒత్తిడితో న్యాయవ్యవస్థకు ముప్పు

- న్యాయవ్యవస్థను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు
- రాజకీయ ప్రయోజనాలకై న్యాయ వ్యవస్థ పై ఒత్తిడి
- సీజేఐకి సంచలన లేఖ రాసిన 600 మంది న్యాయవాదులు

**న్యూఢిల్లీ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ కు దాదాపు 600 మంది ప్రముఖ న్యాయవాదులు సంచలన లేఖ రాశారు. తమను కొందరు వ్యక్తులు ఒత్తిళ్లకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమపైన న్యాయ వ్యవస్థ పైనా ఒత్తిడి తెచ్చేందుకు వారు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఎంతో శ్రేష్ఠమైన న్యాయవ్యవస్థను దెబ్బతీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా సహా దేశంలోని దాదాపు 600 మంది న్యాయవాదులు సీజేఐ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. కొందరు వ్యక్తులు పొలిటికల్ అజెండాతో తమ స్వార్థ ప్రయోజనాలు కోసమని న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చి.. దాని పరువు తీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆ లేఖలో వారు సీజేఐకి ఫిర్యాదు చేశారు. ఓ వర్గం న్యాయమూర్తులు తమని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారి పేర్లను ఎక్కడా వెల్లడించకుండా ఆరోపణలు చేశారు. కొందరు న్యాయవాదులు రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉంటూ వారి కేసులు వాదిస్తున్న వారి తీర్పును ప్రభావితం చేయడానికి ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. తీర్పును వారికి అనుకూలంగా మార్చుకునేందుకు వారు రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో కొన్ని సార్లు న్యాయమైన తీర్పు వెలువడే అవకాశం ఉండదని తెలిపారు. రాజకీయ నాయకులకు సంబంధించిన కేసుల విచారించే న్యాయవాదులను వారు టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. కోర్టులపై ప్రజల్లో విశ్వాసం తగ్గించేందుకు వారు తీర్పులపై తప్పుడు కథనాలను సృష్టిస్తున్నారని వెల్లడించారు. న్యాయవాదులు వారికి అనుకూలమైన తీర్పును వెల్లడించకపోతే.. వెంటనే వారు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసి తీర్పును, న్యాయవాదులను ప్రభావితం చేస్తున్నారని పేర్కొన్నారు. కోర్టు తీర్పును ప్రభావితం చేసే ఇటువంటి ఒత్తిళ్లను తిప్పకొట్టాలని కోరారు. న్యాయస్థానాలు కోసం నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని సూచించారు. అయితే ఆ 600 మంది న్యాయవాదులు మార్చి 26న ఈ లేఖ రాసినట్లు సమాచారం.

## రెండోదశ లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ షురూ

**న్యూఢిల్లీ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

సార్వత్రిక ఎన్నికల రెండో విడత పోలింగ్ జరిగే నియోజకవర్గాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రెండో దశలో 12 రాష్ట్రాల్లో ఏప్రిల్ 26న పోలింగ్ నిర్వహించనున్నారు. 88 లోక్ సభ నియోజకవర్గాల్లో ఆ రోజు ఓటింగ్ ప్రక్రియ సాగుతుంది. రెండో దశ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. రెండో విడతలో కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జమ్మూ కాశ్మీర్, అసోం, త్రిపుర రాష్ట్రాల్లో పోలింగ్ జరగనుంది. ఈ 12 రాష్ట్రాల్లో గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు ఏప్రిల్ 4 వరకు గడువు ఉంది. ఏప్రిల్ 5న నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలిస్తారు. జమ్మూ కాశ్మీర్ లో మాత్రం ఏప్రిల్ 6న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సాగుతుంది. నామినేషన్లు ఉపసహరించుకునేందుకు ఏప్రిల్ 8 వరకు గడువు ఉంది. రెండో దశలో ఏప్రిల్ 26న పోలింగ్ నిర్వహించేందుకు ఈసీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. హింసాకాండతో అట్టుడుకుతున్న మణిపూర్ రాష్ట్రంలోని ఔటర్ మణిపూర్ నియోజకవర్గంలో రెండో విడతలోనే పోలింగ్ జరగనుంది. అయితే ఇన్నర్ మణిపూర్ లోక్ సభ నియోజకవర్గంలో మాత్రం ఫస్ట్ ఫేజ్ లో ఏప్రిల్ 19న పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రాష్ట్రంలో ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. రెండో దశలో బీజేపీకి పట్టున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, యూపీలో ఎన్నికలు జరగనుండటం ఆసక్తిగా మారింది.

## మాల్దీవులకు చైనా నీటి సాయం..

**టిబెట్ నుంచి 1500 టన్నుల నీరు చేరవేసిన డ్రాగన్**

**టిబెట్, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

భారత్‌తో వివాదం తర్వాత మాల్దీవులకు చైనా మరింత దగ్గరైంది. మాల్దీవులకు అన్నివిధాలా సాయం చేసేందుకు డ్రాగన్ కంట్రీ సిద్ధమైంది. తాజాగా మాల్దీవుల్లో నీటి కొరత ఏర్పడింది. దీంతో ఆ దేశానికి 1500 టన్నుల తాగునీరును చైనా అందజేసింది. చైనా ఆధీనంలో ఉన్న టిబెట్‌లోని హిమనీ నదాల నుంచి చైనా వీటిని సేకరించి మాల్దీవులకు పంపించింది. టిబెట్ అటానమస్ రీజియన్ ఛైర్మన్ యాన్ జిన్హాయ్ మాల్దీవుల్లో గతేడాది నవంబరులో పర్యటించిప సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జును కలిశారని, తాగునీటి కొరతను అధిగమించేందుకు సాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతేకాకుండా మాల్దీవులకు బహుళ రంగాలలో సహాయం చేస్తానని చైనా హామీ ఇచ్చింది. మొహమ్మద్ ముయిజ్జు నవంబర్ 2023లో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి చైనాతో కలుపుగోలుగా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో ఇరు దేశాలు పరస్పర సహకార మంత్రం జపిస్తున్నాయి. ఇప్పటికే మాల్దీవులతో చైనా సైనిక ఒప్పందం కుదుర్చుకుంది. డిప్యూటీ డైరెక్టర్ మేజర్ జనరల్ జాంగ్ బావోకున్‌ను కలిసిన వెంటనే బీజింగ్‌తో కొత్తగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం చైనా నుంచి తమ దేశానికి చైనా బాష్ప వాయుగోళాలు, పెప్పర్ స్ప్రే వంటి అస్త్రాలను ఉచితంగా అందిస్తోందని, అలాగే సైనిక శిక్షణ ఇస్తుందని మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు వెల్లడించారు. ఇక తాజాగా తాగునీటి కొరతను అధిగమించేందుకు చైనా పంపిన నీటితో తమ దేశంలో తాగునీటి కొరతను అధిగమించవచ్చని ఆయన పేర్కొన్నారు. మాల్దీవులకు నీటి కష్టాలు రావడం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ ఎన్నో సార్లు తాగునీటి కొరత ఏర్పడగా పొరుగున ఉన్న దేశాలు తాగునీటిని అందించాయి. డిసెంబరు 4, 2014న మేల్ వాటర్ అండ్ సీవరేజ్ కంపెనీ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించగా ఆ సమయంలో భారత్ 'ఆపరేషన్ నీర్' పేరిట 375 టన్నుల నీటిని అందించింది. భారత్ నుంచి బహుళ విమానాల్లో నీటిని సరఫరా చేసింది. రెండు భారతీయ నౌకల్లో సుమారు 2000 టన్నుల నీటిని సరఫరా చేసింది. మాల్దీవులు భారత్‌కు సమీపంలో ఉన్న దీవుల సముదాయం. లక్షద్వీప్‌లోని మినికాయ్ ద్వీపం నుంచి కేవలం 70 నాటికల్ మైళ్లు, భారత్ నుంచి 300 నాటికల్ మైళ్ల దూరంలో ఉండటంతో ఎన్నోసార్లు మాల్దీవులను భారత్ ఆదుకుంది.

## టెక్ దిగ్గజం బిల్‌గేట్స్‌తో ప్రధాని భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

ఒకరేమో ప్రపంచ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్.. మరొకరకు భారత దేశాన్ని డిజిటల్ ఇండియాగా తీర్చిదిద్దుతున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ. వీరిద్దరి మధ్య జరిగే సంభాషణ ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది కదూ! తాజాగా ఈ అద్భుత సంఘటనకు ఢిల్లీ వేదికగా మారింది. ఇటీవల భారత పర్యటనలో భాగంగా ఢిల్లీ వచ్చిన బిల్‌గేట్స్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య అంశాలపై చర్చ సాగింది. మోదీ, బిల్‌గేట్స్‌ల మీటింగ్‌కు సంబంధించిన వీడియోను విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి సంభాషణకు సంబంధించిన ట్రైలర్ వీడియోను విడుదల చేశారు. పూర్తి వీడియోను శుక్రవారం రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు ఈ గ్లింప్స్ చూస్తే ఇరువురి మధ్య పలు కీలక అంశాలపై చర్చ జరిగినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మహిళల నేతృత్వంలో అభివృద్ధి, వ్యవసాయం, ఆరోగ్యం, వాతావరణ అనుకూలతలో ఆవిష్కరణల వంటి అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోదీ భారత ప్రభుత్వం టెక్నాలజీని ప్రజలకు ఎలా చేరువ చేస్తుందన్న విషయాలను బిల్‌గేట్స్‌తో చర్చించారు. వాతావరణ మార్పులతో పాటు కరోనా, వ్యవసాయం, డిజిటల్ ఎకానమీ వంటి ఎన్నో అంశాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ వీడియో ఫుల్ ఎపిసోడ్‌పై అంచనాలను పెంచేసింది. ఇదిలా ఉంటే ఈ నెల మొదటి వారంలో బిల్‌గేట్స్ భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గేట్స్‌తో భేటీ అయిన విషయాన్ని మోదీ ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. గేట్స్‌తో మీటింగ్ అద్భుతంగా సాగిందన్న పీఎం.. పుడమి పరిపరక్షణ, సామాన్యులకు సాధికారత వంటి అనేక అంశాలపై చర్చించినట్లు ఆ సమయంలో ట్వీట్ చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । మార్చి । 29 । 2024


# బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు







**కర్నూలు, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు, శాశ్వత లోక్ అదాలత్ ప్రజా ప్రయోజనాల సంస్థ అధ్యక్షుడు ఎం వెంకట హరినాథ్ పాల్గొని, బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 ను గురించి తెలియజేశారు. వివాహానికి బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు దాటి ఉండవలెను. ఈ చట్టం ప్రకారం ఎవరైనా పురుషుడు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న మైనర్ బాలికను వివాహం చేసుకొని, తనతో సంసారం చేసినట్లైతే బాల్య వివాహ చట్టం 2006, పోక్సో చట్టం 2012 %ഒ% సవరణ చట్టం 2019 మరియు వాటికి ఎలాంటి శిక్షలు విధించబడును గురించి తెలియజేశారు. పెళ్లి చేసుకునే వారు, పెళ్లి చేయించేవారు, పెళ్ళికి హాజరు అయిన వారు కూడా శిక్షకు అర్హులు. మైనర్ బాలికను వివాహం చేసుకున్న వరుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా ఒక లక్ష రూపాయలు లేదా రెండు కలిపి కూడా విధించబడును, వాళ్ళ తల్లిదండ్రులకు మరియు బంధువులకు రెండు సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష మరియు ఒక లక్ష రూపాయల జరిమాన విధించబడుతుంది. దేవాలయాలలో నోటీసు బోర్డుల యందు బాల్య వివాహ నిరోధ చట్టం ప్రకారం విధించే శిక్షలు గురించి ప్రదర్శన చేస్తామన్నారు, తల్లిదండ్రులు, సంరక్షకులు, మరే ఇతర వ్యక్తులు, బాల్య వివాహాన్ని ప్రోత్సహించిన, సంరక్షించే బాధ్యతను కలిగిన, అనుమతించిన శిక్షకు అర్హులు. సంబంధిత వివాహాల నిరోధక అధికారులు మరియు ఇతర శాఖాధికారులు, బాల్య వివాహం నిలుపుదల చేసే సమయంలో శిక్షలను తెలియజేస్తూ రాసిన అంగీకార పత్రములను తప్పని సరిగా వరుడు, వరుడి తల్లిదండ్రులు, వధువు తల్లిదండ్రుల సంత కంతో విడివిడిగా తీసుకున్నట్లయితే చాలా వరకు బాల్య వివాహాలను అరికట్టవచ్చునని భావించడమైనది. ఈ బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన వెంటనే సంబంధిత శాఖల వారికి తెలియజేయవలసినదిగా కొరడమైనది లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించిన సమర్థమైన న్యాయం అందించబడును. మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు ఉండాలని, అలాగే మహిళలకు చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, మోటార్ ప్రమాదాలను, ప్రీ అరెస్టు, అరెస్టు మరియు రేమండ్ స్టేజ్ ను గురించి కూడా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల వారు, అంగనవాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అహెూబిలేశుని సన్నిధిలో రాయల్ కాప్స్ సభ్యులు





- **స్వామీ వారి జన్మ నక్షత్రంలో దర్శించుకోవడం సంతోషంగా ఉంది...**
- **రాయల్ కాప్స్ సభ్యులు**

**ఆళ్లగడ్డ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిళం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురువారం జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు విశేష పూజలు నిర్వహించారు. స్వాతి సందర్భంగా నవ నారసింహ క్షేత్రాలను రాయల్ కాప్స్ గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవ రాయుడు, ఏపీ, తెలంగాణ యూత్ పొలిటికల్ ప్రెసిడెంట్, జర్నలిస్టు అంగం శివ రాయల్, మనోజ్, గూడూరు సంతోష్, డాక్టర్ లక్ష్మణ్, ఏపీ టూరిజం హరిత మేనేజర్ గోపాల్, మాజీ సర్పంచ్ చౌటపల్లి పాములేటి,సర్పంచ్ ఉపేంద్ర, తదితరులు స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామీ వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామీ వారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# ముకుందాపురంలో త్రాగునీటి అవస్థలు..

- **వారం రోజుల నుంచి త్రాగునీటి కష్టాలు..**
- **ప్రత్యామ్నాయంగా త్రాగునీటి సౌకర్యం కల్పించని అధికారులు..**
- **పంట పొలాలలో త్రాగునీరు తెచ్చుకుంటున్న గ్రామస్తులు..**
- **విద్యుత్ సౌకర్యం ఉన్నప్పుడే త్రాగునీరు..**
- **మా నీటి కష్టాలు తీర్చేది ఎవరు అంటున్న గ్రామస్తులు..**

**నంద్యాల/ రుద్రవరం, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**



వేసవిలో త్రాగునీటి కొరకు ఇబ్బంది రాకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ పంచాయతీ అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగు నీటి కష్టాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండడంతో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. వివరాల్లోకి వెళితే గుక్కెడు నీళ్ల కోసం కిలోమీటర్లు దూరము వెళ్లి పంట పొలాలలో వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రుద్రవరం మండలంలోని ముకుందాపురం గ్రామంలో దాదాపు 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ కుటుంబాలకు త్రాగునీటి సౌకర్యం కోసం రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకు ను ఏర్పాటు చేసి అధికారులు నీటి సరఫరా చేస్తున్నారు. అయితే గత వారం రోజుల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకు కు త్రాగునీరు సరఫరా కాకపోవడంతో గ్రామంలో త్రాగునీటి కష్టాలు నెలకొన్నాయి. కావున గ్రామంలో ఎక్కడ త్రాగునీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు పంట పొలాల్లో ఉన్న వ్యవసాయ బోరు బావుల దగ్గరకు వెళ్లి ట్రాక్టర్లు, మోటార్ సైకిళ్ళు ,తోపుడు బండ్లు ,మీద బిందెలతో నీటిని తెచ్చుకుంటున్నారు. పంట పొలాల్లో కూడా విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో మాత్రమే నీళ్లు తెచ్చుకోవడానికి వీలవుతుందని గ్రామస్తులు వ్యక్తపరుస్తున్నారు. మిగతా సమయంలో నీళ్లు తెచ్చుకోవడానికి విద్యుత్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.



# కల్లూరు 33వ వార్డు వైసిపి నాయకుడు టిడిపిలోకి చేరిక




**కల్లూరు/పాణ్యం, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

కల్లూరు పట్టణ 33వ వార్డుకు చెందిన వైసిపి నాయకుడు సల్కాపురం రాజశేఖర్‌తో పాటు 30 కుటుంబాలు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరి చరిత రెడ్డి కండువా వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారు రాజశేఖర్, నరసప్ప, సురేష్, లింగన్న, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రామకృష్ణ, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్ ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన యువకులు

**నంద్యాల, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణం 37వ వార్డుకు చెందిన కౌన్సిలర్ నాగార్జున , మణికంఠ ఆధ్వర్యంలో 200 మంది యువకులు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కండువా వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఫిరోజ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్న పథకాలకు ఆకర్షణ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కలకలం రేపుతున్న క్షుద్ర పూజలు..

- **భయాందోళనకు గురవుతున్న ఇంటి యజమాని..**





**నంద్యాల/రుద్రవరం, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రంలో కలకలం రేపుతున్న క్షుద్ర పూజలు. గురువారం మండల కేంద్రంలోని బొరుగులపేట కాలని భాస్కర నందీశ్వర స్వామి ఆలయం పరిధిలో అరుణోదయ విద్యా మందిరం వెనుక భాగంలో లింగమయ్య ఇంటి స్థలం ముందు భాగంలో కలకలం రేపుతున్న క్షుద్ర పూజలు. భయాందోళనకు గురవుతున్న ఇంటి యజమాని లింగమయ్య. ఈ సందర్భంగా ఇంటి యజమాని ఈడిగ లింగమయ్య మాట్లాడుతూ బుధవారం రాత్రి తన ఇంటి ముందర భాగంలో ముగ్గులు వేసి కుంకుమ పసుపు చల్లి టెంకాయ నిమ్మకాయలు పగలగొట్టి నాపై కక్ష సాధింపుతో క్షుద్ర పూజలు చేశారని కావున ఇలాంటి భయాందోళనకు గురి చేసేటువంటి క్షుద్ర పూజలు చేసేవారిని ఉన్నతాధికారులు ఇటువంటి ఆకతాయిలను పసిగట్టి పట్టుకుని కఠినమైన శిక్షలతో ఇలాంటివి మునుముందు చేయకుండా దోషులకు తగిన బుద్ధి చెప్పాలని ఉన్నతాధికారులను ఆయన కోరుతామన్నారు. అలాగే ఇలాంటి క్షుద్ర పూజలు మండల కేంద్రంలో చాలాచోట్ల గ్రామంలోని చిన్నపిల్లలను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జరుగుతున్నాయన్నారు. అందువలన ఉన్నతాధికారులు ఇలాంటి వారిని వెంటనే పట్టుకుని వారిని శిక్షించాలని ప్రజలు కోరుచున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## టిడిపి ఎంపీ అభ్యర్థికి ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు



**ఆలూరు, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరులో టిడిపి ఎంపీ అభ్యర్థి పంచలింగ నాగరాజుకి టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.. అనంతరం సాయిబాబా దేవస్థానంలో బాబా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆలూరు లో జరిగిన కురువ గర్జన తరుణంలో టిడిపి అధిష్టానం నన్ను గుర్తించి కర్నూలు ఎంపీ కేటాయించడం జరిగిందని అందుకని చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను ఎంపీ అయిన వెంటనే మొదటిగా ఆలూరు నియోజకవర్గం ప్రజలు చిరకాలం కోరిక అయినటువంటి నగర్డోన-వేదావతి ప్రాజెక్టులు పూర్తి చేయడమే నా లక్ష్యమన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

- ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన తెలుగు శంకరయ్య మృతి చెందారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందనని ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి అన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి సింగల్ వైండ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు తెలుగు మన్యం రామచంద్రయ్య ముత్యాలు లోకేష్ నాయుడు దశరథ తెలుగు ఆంజనేయులు సురేష్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీ కొట్టిన పెళ్ళి వాహనం



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

పెళ్ళి కి వెళ్తున్న వాహనం చెట్టు కు ఢీ కొట్టిన సంఘటనలో ఒకరికి చేతి విరగ్గ ఐదుమందికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం మండలంలోని పుల్గర్ చర్ల రోడ్డు లో చోటుచేసుకుంది.స్థానికుల వివారాల ప్రకారం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన 20మంది పాన్ గల్ మండలంలోని బుసిరెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న ఓ వివాహానికి బులెరొ వాహనం లో వెళ్తున్న సందర్భంలో వాహనాన్ని డ్రైవర్ ఓవర్ స్పీడ్ నడపడంతో అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టినట్లు, ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా పలువురికి స్వల్ప గాయాలయినట్లు తెలిపారు. బాధితులను వనపర్తి ఏరియా ఆసుపత్రిలో ప్రణాళిక సంఘం అధ్యక్షులు చిన్నారెడ్డి ప్రార్థించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి





**శ్రీరంగాపూర్/ వనపర్తి, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని మాజీ వార్డ్ మెంబర్ గంగన్న కుమారుడు నరేష్ యాదవ్ సూర్యవంశం సత్తి. కుమారుడు అశోక్ వారి పెళ్లి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మరియు డాక్టర్ జిల్లేల ఆదిత్యా రెడ్డి వనపర్తి నియోజకవర్గ యువ నేత ఏఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్ ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బి.గోవింద్ ఉపాధ్యక్షులు విష్ణు ముదిరాజ్, మండల రైతు కమిటీ అధ్యక్షుడు పి.రాములు యాదవ్, ఎస్సీ సెల్ శీను, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, రామరాజు, రామచంద్రి, సోషల్ మీడియా సోప్పరి రమేష్, కుమ్మరి తిరుపతయ్య, పిల్లికండ్ల కుర్మయ్య, వడ్డే సూరి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాలను తెరిచి సైబర్ నేరాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు

- సంభందం లేని వ్యక్తులకు తమ గుర్తింపు కార్డులను గానీ,బ్యాంకు ఖాతా వివరాలు గానీ తెలుపవద్దు
- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

ఇతర దేశాలు మరియు రాష్ట్రాల నుండి సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకుల నగదును కాజేస్తూ సైబర్ నేరగాళ్లు విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ విధంగా సైబర్ నేరాలకు నేరగాళ్లు ముందుగా లోన్లు ఇప్పిస్తామని చెప్పి కొంతమంది అమాయకుల పేర్ల మీద బ్యాంకు ఖాతాలను తెరిచి,సైబర్ నేరాల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును ఆ ఖాతాలలో జమ అయ్యేలా చేస్తున్నారు.దర్జాగా ఒక ప్రాంతంలో కూర్చొని స్మార్ట్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా అమాయకులకు మెసేజ్ లు,ఫోన్లు చేస్తూ అత్యాశకు గురిచేస్తూ వారి బ్యాంకు ఖాతాలో ఉన్న నగదును సులభంగా కాజేస్తున్నారు.కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయకుల పేర్లతో బ్యాంకు ఖాతాలను తెరిచి,వారికి తెలియకుండానే వారి అకౌంట్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును ఇటీవల ఇల్లందు పోలీసులు రట్టు చేశారు.వివరాల్లోకి వెళితే సుధాకర్ అను వ్యక్తి అశోక్ గుప్తా అను మరో వ్యక్తితో కలిసి దుబాయ్ నుండి ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామానికి చెందిన తన బావమరిది కస్యా చినబాబుఏహర్షకు ఫోన్ చేసి ట్రేడింగ్ చేయడానికి ఒక కరెంట్ బ్యాంకు ఖాతా కావాలని చెబుతాడు.అట్టి ఖాతాను తెరిచి ఇచ్చినందుకు 50 వేల రూపాయలు ఇస్తానని చెబుతాడు.గాంధీ చౌక్ బ్రాంచ్,ఖమ్మం హెచ్.డి. ఎఫ్.సి బ్యాంకు నందు లోన్ కన్సల్టెంట్ గా పనిచేస్తున్న కస్యా చినబాబుఏహర్ష ఆశపడి ముందుగా తన భార్య ప్రియాంక పేరు మీద బ్యాంకు ఖాతాను తెరిచి వివరాలను ఇస్తాడు.అనంతరం మరికొంత కాలానికి అశోక్ గుప్తా మరలా హర్షకి ఫోన్ చేసి మరో ఐదు బ్యాంకు ఖాతాలు కావాలని చెప్పడంతో ఇల్లందు వాస్తవ్యురాలైన తన భార్య ప్రియాంకకు చెబుతాడు.అప్పుడు ప్రియాంక ఇల్లందులో తన స్నేహితుడైన చైతన్య అనే వ్యక్తికి చెప్పి,అతనికి డబ్బు ఆశ చూపడంతో అతను తనకు తెలిసిన డ్వాక్రా మహిళలు ఐదుగురికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు లోన్ ఇప్పిస్తామని చెప్పి ఖమ్మం గాంధీచౌక్ లో బ్యాంకు ఖాతాలను తెరిపించి హర్ష ద్వారా సుధాకర్ మరియు అశోక్ గుప్తాలకు ఖాతాల వివరాలను పంపించాడు.అందుకుగాను హర్ష చైతన్యకు ఒక లక్ష రూపాయలు నగదును ఇచ్చాడు.బ్యాంకు ఖాతాలను తెరిచిన ఐదుగురు మహిళలకు ఒక్కొక్కరికి 15వేల రూపాయల చొప్పున చైతన్య 75 వేల రూపాయలను వారికి ఇచ్చి మిగతా 25 వేల రూపాయలను అతను తీసుకుంటాడు.ఈ ఐదు బ్యాంకు ఖాతాలకు సంభందించి ఆన్లైన్ బ్యాంకింగ్,ఏటీఎం కార్డుల వివరాలను కూడా దుబాయ్ లో ఉన్న అశోక్ గుప్తాకు పంపించారు. అసలు అమాయకుల బ్యాంకు ఖాతాలతో ఏమి చేస్తున్నారో అని పోలీసులు ఆరా తీయగా దుబాయి కేంద్రంగా అశోక్ గుప్తా మరియు సుధాకర్ లు ఇండియాలోని పలు వ్యాపారస్తులకు ఒక వాట్సాప్ గ్రూప్ ద్వారా క్రిప్టో కరెన్సీ,బిట్ కాయిన్ లలో పెట్టుబడి పెడితే వారి నగదుకు చాలా రెట్లు కలిపి ఇస్తామని మాయమాటలు చెప్పి,వారు జమ చేసే నగదును ముందుగానే ఓపెన్ చేసిన అమాయకుల ఖాతాల్లో జమ చేయించేవారు.అనంతరం ఇట్టి ఖాతాల్లోని నగదును దుబాయ్ కి బదిలీ చేయించుకుని అక్కడ విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు.గతంలో ఇదే తరహాలో ఆన్లైన్ మోసాలకు పాల్పడిన అశోక్ గుప్తా మరియు సుధాకర్ లపై హైదరాబాద్ ఎల్బి నగర్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయినట్లు గుర్తించడం జరిగింది.ప్రస్తుతం ఇట్టి కేసుతో సంభందం ఉన్న నిందితులను ఇల్లందు పోలీసులు గురువారం రిమాండ్ చేయడం జరిగిందని తెలియజేసారు.





# కాంగ్రెస్ పార్టీలోచేరిన బునియదిపుం గ్రామ, బిఆర్ఎస్ నాయకులు

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగాఆహ్వానం
- డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి రెడ్డి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు

**పెబ్బేరు, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్ న్యూస్):-**

పెబ్బేరు మండలం పరిధిలో గురువారం బునియదిపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఈరోజు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ సమక్షంలో విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో కొంత మంది విజయ్ గౌడు మురళీధర్ ఉప్పరి రాములు మహమ్మద్ బాబు వెంకటస్వామి గౌడు బుచ్చిబాబు గౌడు తదితర నాయకులు చేరడం జరిగింది.బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన కార్యకర్తలురాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరి సమన్వయంతో గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, కృపాకర్ రెడ్డి వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి పాతపల్లి శేఖర్,సుగురు శివ, గ్రామ నాయకులు ఆచ్చన్న నాయుడు,ఎస్ కురుమన్న,మురళి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । మార్చి । 29 । 2024
జనరల్ న్యూస్
05

# గ్రామాల్లో విరివిగా.. మద్యం అమ్మకాలు

- అధికారుల పనితీరు ఇక అంతేనా...
- ఏన్నికల కోడ్ ఆమల్లో వుందా... లేదా..?
- వైన్స్ షాపులకు లిమిట్..
- బెల్ట్ షాపులకు నో లిమిట్..
- గ్రామాల్లో విరివిగా మద్యం అమ్మకాలు..
- మెరుపు దాడులు..
- పలు మండలాల్లో పైపై దాడులు..

**చెన్నారావుపేట, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి మధ్యం పై ప్రత్యేక దృష్టి సాధించారు. సగం జీవితాలు మధ్యం తోనే మయం అవుతున్నాయి ఆని మధ్యం ని అరికట్టాలి ఆని ప్రభుత్వం ప్రణాళిక రచయిస్తుంటే సదరు శాఖ ప్రోత్సహం తోనే ప్రభుత్వంకి చెడ్డ పేరు వస్తుంది అని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. నర్సంపేట నియోజకవర్గ పరిధిలో గల చెన్నారావుపేట మండలంలో ఎన్నికల కోడ్ అమలులో వుందా.. లేదా అన్నట్టుగా వుంది ఆని పలువురు గ్రామస్థులు భాహిరంగంగా ఆరోపిస్తున్నారు.ఎన్నికల కోడ్ అమలులో వున్న గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం



అమ్మకాలు గ్రామాల్లో భహిరంగంగా విక్రయాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు.

**వైన్స్ షాపులకు లిమిట్...**

తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రం అంతటా రాత్రి 8 గంటల వరకు వైన్స్ షాపులు మూసి వేయాలి ఆని కీలక అదేశాలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఈల సమయం నిర్ణయించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కి ప్రత్యకంగా మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు.

**బెల్ట్ షాపు లకు నో లిమిట్......**

వైన్స్ షాపులకు 8 గంటల వరకు అనే నిబంధత సరే మరి బెల్ట్ షాపు ల సంగతీ ఏంటీ మరీ... అంటూ ప్రజలూ ఏన్ని సార్లు విమర్శించిన సంబంధిత శాఖ మాకు ఏం సంబంధం లేదు అన్నట్టుగా వ్యవహరించడం వెనుక వున్న ఆంతర్యం ఏంటో మరీ. గ్రామాల్లో విరివిగా విచ్చల విడిగా జోరుగా మద్యం అమ్మకాలు ప్రతీ నిత్యం ప్రతి రోజూ జరుగుతున్న సంబంధిత అధికారులు మౌనం వెనుక వున్న మర్మం ఏంటో మరీ ఆని గ్రామస్థులు ముక్కన వ్రేలు వేసుకుంటున్నారు. బెల్ట్ షాపులకు 8 గంటల సమయం కే మూసివేయడం కావునా గ్రామాల్లో మధ్య రాత్రి 12గంటల వరకూ ఈ యెక్క మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఆని ఆరోపణలు పెద్ద ఎత్తున ప్రచారం అవుతున్నాయి.

**గ్రామాల్లో విరివిగా మద్యం అమ్మకాలు......**

ఎన్నికల కోడ్ అమలులో వున్న గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ పక్కత్రోవ పట్టిందా.. పట్టించుకుంట లేరా.. గ్రామాల్లో బెల్ట్ షాపు లను నిర్మూలించాలి ఆని సంబంధిత శాఖను గ్రామస్థులు వేడుకుంటునన్నారు.

**మెరుపు దాడులు......**

దాగుడు మూతలు లా దాడులు జరపడం వల్ల పుట్ట గొడుగుల్ల పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు అప్పుడప్పుడు ఆయా ఆయా గ్రామాల్లో ఏదో ఒక షాప్ లో మెరుపు దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్న సంబంధిత శాఖ అని ఆరోపణలు వస్తున్నాయి.

## ఇది కాంగ్రెస్ తెచ్చిన కరవు

- రైతులు ఆగమైపోతున్నా పట్టింపులేదు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**సిరిసిల్ల, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య విధానాల వల్ల రైతులు ఆగమైపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సారంపల్లిలో ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను కేటీఆర్ పరిశీలించారు. పంటల నష్టంపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రైతుల్లో భరోసా నిపండానికి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పటిరకు చేయలేదని విమర్శించారు. రైతుబంధుకు కేసీఆర్ సర్కార్ రూ.7 వేల కోట్లు సిద్ధంచేసిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పంటసాయాన్ని ఆపిందని చెప్పారు. తాము రైతుల కోసం ఉంచిన డబ్బులను కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చిందన్నారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, చివరికి వారిని కూడా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను రిపేర్ చేయడానికి రేవంత్ రెడ్డికి చేతకావడం లేదని విమర్శించారు.

## కేజ్రీవాల్‌కు మరో నాలుగు రోజుల కస్టడి

- ఏప్రిల్1న కోర్టు ముందు ప్రవేశ పెట్టాలని ఆదేశం
- దేశం ముందు ఆప్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం
- ఇదంతా రాజకీయ కుట్ర అన్న కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

దిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈడీ కస్టడీని దిల్లీ న్యాయస్థానం మరో నాలుగు రోజుల పాటు పొడిగించింది. ఏప్రిల్ 1వరకు ఆయన్ను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ నిర్ణయం వెల్లడించింది. గతంలో విధించిన ఏడు రోజుల కస్టడీ గురువారంతో ముగియడంతో ఈడీ అధికారులు ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట హాజరుపరిచారు. మద్యం కేసులో కేజ్రీవాల్‌ను ఇంకా విచారించేందుకు మరో ఏడు రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరగా.. నాలుగు రోజుల పాటు కస్టడీకి అనుమతించారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 11గంటలకు తమ ఎదుట హాజరు పరచాలని ఆదేశించారు. కేజ్రీవాల్‌ను విచారించే సమయంలో ఐదు రోజులు స్టేట్‌మెంట్‌లను రికార్డు చేశామని.. ఆయన దాటవేత సమాధానాలను చెబుతున్నారని ఈడీ ఆరోపించింది. డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను ఆయన వెల్లడించలేదని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. అదే సమయంలో మరో ముగ్గురు వ్యక్తుల వాంగ్మూలాలను సైతం రికార్డు చేసినట్లు తెలిపింది. అంతకముందు కేజ్రీవాల్ స్వయంగా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఈ కేసులో తన పేరును నలుగురు సాక్షులు మాత్రమే ప్రస్తావించారని.. ఒక సీఎంను అరెస్టు చేసేందుకు ఆ వాంగ్మూలాలే సరిపోతాయా? అని 'ఈడీ'ని ఉద్దేశించి ప్రశ్నించారు. దేశం ముందు 'ఆప్'ను ఓ అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈడీ విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధమేనని ఈ సందర్భంగా కేజ్రీవాల్ అన్నారు. మార్చి 21న కేజ్రీవాల్‌ను 'ఈడీ' అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దిల్లీ మద్యం విధానం కేసు 'రాజకీయ కుట్ర' అని.. దీనికి ప్రజలే సమాధానం చెబుతారని సీఎం కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న ఆయన్ను రౌస్ అవెన్యూ కోర్టులో నేడు హాజరుపరిచారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్తున్న సమయంలో అక్కడున్న విలేకరులతో ఆయన ఈవిధంగా వ్యాఖ్యానించారు.

## హంతకులకు ఓటేయొద్దు

- మరోమారు వివేకా తనయ వినతి
- ఐదేళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతన్న పట్టించుకోని జగన్
- అన్న అంటే చెల్లెలుకు చేసే న్యాయం ఇదేనా
- వివేకా కుమార్తె సునీత ప్రశ్న

**హైదరాబాద్, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

హంతకులకు ఓటు వేయవద్దని మాజీ మంత్రి వివేకా కుమార్తె సునీత మరోమారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ హైకోర్టు వద్ద గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి సీఎం జగన్ ప్రొద్దుటూరు సభలో చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. చిన్నాన్న అంటే అర్థం తెలుసా? నాన్న తర్వాత నాన్న.. అలాంటి వ్యక్తిని చంపితే కుట్రను ఛేదించలేదు. పైగా.. చిన్నాన్న కుమార్తెపైనే నిందలు వేయడం న్యాయమా? మీ చెల్లి కోర్టులు, పోలీసుల చుట్టూ తిరుగుతుంటే అన్నగా మీ బాధ్యత ఏంటి? బంధుత్వాలకు అర్థం తెలుసా? చిన్నాన్నను ఎవరు చంపారో దేవుడికి తెలుసు, జిల్లా ప్రజలకు తెలుసు అంటున్నారు. అవును మీరు నిజమే చెప్పారు. వివేకాను చంపించింది ఎవరో.. దేవుడికి, మీకు, జిల్లా ప్రజలకు తెలుసు. అందుకే నిందితులను అంత బాగా రక్షిస్తున్నారని ఎద్దేవా చేశారు. హంతకుడే చెబుతున్నాడు.. వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డే వివేకాను హత్య చేయించారని. ఒకరు చెప్పింది నమ్ముతున్నారు.. ఇంకొకరు చెప్పింది నమ్మడం లేదు. ఐదేళ్లు మీ ప్రభుత్వం ఉండి కూడా ఏం చేశారు? నిందితులను రక్షించేది మీరు కాదా? గతంలో సీబీఐ విచారణ కోరింది మీరే.. ఆ తర్వాత పిటిషన్ ఉపసంహరించుకున్నదీ మీరే. ఎన్నికలు వస్తున్నాయని ఐదేళ్ల తర్వాత చిన్నాన్న గుర్తొచ్చారా? మీరు చేయాల్సిన పని సరిగా చేయనందుకే బయటకు రావాల్సి వచ్చింది. ఎవరు స్వార్థపరులు? ఎవరు పదవుల కోసం హత్య కేసును వాడుకుంటున్నారు. హంతకులకు ఓటు వేయమని మీరు అడుగుతున్నారు. సినిమాలో రౌడీలు ఉంటారు, విలన్ ఉంటాడు. కేవలం రౌడీలను పట్టుకుంటే సరిపోతుందా? విలన్‌ను కూడా పట్టుకోవాలి కదా. చిన్నాన్న చనిపోయి ఐదేళ్లు అవుతోంది. సానుభూతి పొంది ఎన్నికల్లో ఓట్ల కోసం పాకులాడుతున్నారు. తండ్రిని కోల్పోయి నేను న్యాయం కోసం పోరాడుతున్నా. హంతకులకు ఓటు వేయవద్దని మరోసారి ప్రజలను కోరుతున్నా. పదవుల కోసమని నాపై ఆరోపణలు చేస్తున్నారు. న్యాయం కోసం, ధర్మం కోసం నేను పోరాడుతున్నా. సానుభూతి కోసమే ఎన్నికల వేళ చిన్నాన్నను జగన్ తెరపైకి తెస్తున్నారు. వైకాపా పునాదులు వివేకా రక్తంలో మునిగి ఉన్నాయి' అని సునీత ఆవేదన వ్యక్తం చేశారు.

## మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**పెబ్బేరు, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్ న్యూస్):-**

పెబ్బేరు మండల పరిధిలో గురువారం, సూగూరు గ్రామానికి చెందిన మెట్రో టెంట్ హౌస్ లో కూలి పని చేస్తున్న ఎం.డి పక్కకు గత నెల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడమ కాలు విరిగి ఆసుపత్రిలో, చికిత్స పొందుతు న్నాడు. ఆర్థికంగా వెనుకబడిన అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతుగా పెబ్బేరు మైనార్టీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో14,500/- రూపాయలను బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జామ మజీద్ కమిటీ సభ్యులు ఎండి. అప్సర్,మజీద్ , మేయినూద్దిన్, అబ్దుల్ హుస్సేన్ యూత్ కమిటీ సభ్యులు ఎండి. బద్రుద్దీన్ ఇమ్రాన్, గౌస్ తదితర సభ్యులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## మళ్లీ గ్రామాలలో వారం వారం చిట్టీలు





**నెక్కొండ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య ఆనాటి పరిస్థితుల దృశ్య షేర్ మొల, స్పందన, పేర్లతో గ్రామాలలో వారం వారం చిట్టీలు నడిపే సంస్థలను నిషేధించే జీవో తెచ్చారు. ఆనాటి పరిస్థితులలో రాష్ట్రంలో వారం వారం చిట్టీలు చెల్లించలేక వందలాదిమంది ఆత్మహత్య చేసుకున్న సంఘటనలను దృష్టిలోపెట్టుకొని నాటి ప్రభుత్వం ఆ జీవ తెచ్చింది. కానీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ గ్రామాల్లో చాప కింద నీరుల ఆ సంస్థలో కొత్త పేర్లతో బంధన్ అనే పేరుతో గ్రామాలలో వారు వారం వారం చిట్టీలను కొనసాగిస్తున్నారు. పత్రికా విలేకరులు వారిని అడిగితే మాకు ప్రభుత్వం అనుమతించింది అంటు భూకాయిస్తున్నారు. ప్రభుత్వం మీకు ఇచ్చిన పత్రాలు చూపెట్టమంటే చూపెట్టడం లేదు. స్థానిక అధికారులకు సైతం వారు ఇదే సమాధానం చెబుతున్నారు. జిల్లాస్థాయి అధికారులు వెంటనే స్పందించి భవిష్యత్తులో జరగబోయే ప్రాణ ఆస్తి నష్ట నివారణకు వారి పై చర్యలు తీసుకొని ఈ సంస్థలను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను కోరుచున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించని ఎడల గ్రామాల్లో బాధితులు బంధన్ నిర్వాహకులపై భౌతిక దాడులు చేసే ప్రమాదం పొంచి ఉంది.

## భర్తను కట్టేసి చితకబాదిన భార్య

**దెబ్బలకు తాళలేక భర్త మృతి**

**కరీంనగర్, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):**

కరీంనగర్‌లో దారుణం చోటు చేసుకుంది. కట్టుకున్న భర్తను భార్య కట్టేసి కొట్టడంతోమృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో పని చేస్తున్న రోహిణి అనే మహిళ భర్తతో తరచూ గొడవ పడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరోసారి ఇద్దరి మధ్య గొడవ తలెత్తడంతో రోహిణి భర్తను కట్టేసి తీవ్రంగా హింసించడంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# కేసీఆర్‌ను వెన్నాడుతున్న కేసులు

- రాజకీయంగా కోలుకోలేని స్థితిలో పార్టీ
- పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తేనే మనుగడ

హైదరాబాద్, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):

అధికారం కోల్పోవడంతో కెసిఆర్ వెంట నడిచిన వారు ఒక్కొక్కరే వీడిపోతున్నారు. కెసిఆర్‌తో ఇంతకాలం ఉన్న బంధాన్ని వారు కేవలం అధికారంతో మాత్రమే ముడి పెట్టుకు న్నట్లు తెలుస్తోంది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసీటు అయినా గెల్చుకుంటేనే బిఆర్ఎస్‌కు ప్రాణం ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం కేసీఆర్ వ్యక్తిగతంగా, రాజకీ యంగా తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటు న్నారు. ఆయనకు అన్ని దారులు మూసుకుపోయాయన్న ప్రచారం సాగుతోంది. దీనికితోడు అవినీతి, అక్రమాల కేసుల, ఫోన్ ట్యాపింగ్ కేసుల ఉచ్చు తగులుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే పార్లమెంటులో విజయంతో మళ్లీ సర్దుకునే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కూడా ఇప్పుడు అలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన స్వీప్ చేయకున్నా నాలుగైదు సీట్లు తెచ్చుకుని గట్టి ప్రభావం చూపించగలగితే రాజకీయంగా నిలబడతారు. లేకుంటే రాజకీయ సునామిలో కొట్టుకుపోతారు. సెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై అధికారం కోల్పో యిన భారత రాష్ట్ర సమితి అగ్నిపరీక్షను ఎదుర్కొంటున్నది. పదేండ్లు రాష్ట్రాన్నిఏకచత్రాధిపత్యంతో పాలించిన కేసీఆర్ తన రాజకీయ జీవితంలో ఎన్నడూ లేనంత ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి కోలుకోకముందే లోక్‌సభ ఎన్నికలు పార్టీ మనుగడకే సవాల్ విసురుతున్న పరిస్థితి కనిపిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల్లో గణనీయ ఫలితాలు సాధించని పక్షంలో పార్టీ ఉనికి ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు కనిపిస్తు న్నాయి. దశాబ్దంన్నర పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేయడంలో కేసీఆర్, నాటి టీఆరెస్ పాత్ర తక్కువేమీ కాదు. రాష్ట్రం సిద్ధించిన అనంతరం అప్రతి హతంగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నది. మూడోసారి అనూహ్యంగా పరాజయం పాలయ్యారు. తీవ్రమైన ఓటమి నుంచి ఆ పార్టీ కోలుకోకముందే నాలుగు నెలల స్వల్ప కాలంలోనే పార్లమెంట్ ఎన్నికలు ముంచుకురావడం సవాల్‌గా మారింది. కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంలో ఇరుక్కోవడం ఎన్నికల ముందు ఎజెండా కాగా, ఎన్నికల తర్వాత రాద్ధాంతంగా మారింది. తాజాగా కవిత అరెస్టు, జైలు ఆ పార్టీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి. మరో వైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మెడకుచుట్టుకుంటోంది. ఇలాంటి ఇబ్బందికరమైన వాతావరణం నెలకొననగా గోరుచుట్టుపై రోకటిపోటులా పార్టీ నుంచి భారీ స్థాయిలో నాయ కులు, కార్యకర్తలు వలసపోవడం ఇబ్బందిగా మారింది. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలకు పెద్ద సంఖ్యలో సాగుతున్న వల సలు గులాబీ నాయకత్వానికి కంటి మీద కునుకులేకుండా చేస్తు న్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడగానే బీఆరెస్ ఎమ్మెల్యేలుగా గెలిచిన మాజీ మంత్రి కడియం, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం కూలి పోతోందని జోస్యాలు చెప్పడం ప్రారంభించారు. ఇప్పుడు ఆ మాటలే బీఆరెస్‌కు ఇబ్బందిగా మారాయి. నైతికత అంశాన్ని పక్కకుపెడితే తమ ప్రభుత్వ రక్షణకు ఫిరాయింపులను ప్రోత్స హించక తప్పలేదంటూ గేట్లు ఎత్తుతున్నట్లు



ప్రకటించిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి.. ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. తాజాగా నాగేందర్‌ను సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం రాజకీయ కలవరానికి దారితీసింది. పలువురు సిట్టింగ్ ఎంపీలు కూడా పార్టీని వీడారు. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మెజార్టీ సిట్టింగ్ ఎంపీలు రెండు పార్టీల్లోకి జంప్ అయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ పోరాటం చేస్తున్నారు. 17 ఎంపీ స్థానాలకుగానూ ముగ్గురు సిట్టింగులకు బీఆరెస్ అధినేత అవకాశం కల్పించారు. ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ స్థానాలు సిట్టింగ్‌లకు ఇచ్చారు. కరీంనగర్ సీటు గత ఎన్నికల్లో పోటీచేసిన బీ వినోద్ కుమార్‌కు అభ్యర్థికి కేటాయించారు. ఇక మిగిలిన 13 స్థానాలు కొత్తవారిని బరిలో దింపారు. ఎంపీ టికెట్ కోసం పార్టీలో కనీస పోటీ లేదని పార్టీ వర్గాల్లోనే చర్చించుకోవడం గమనార్హం. ఓడిపోయే స్థానానికి పోటీ ఎందుకనే అభిప్రాయంతో పలువురు నేతలు ఉన్నారన్న చర్చలూ నడిచాయి. వలసలను నివారిం చేందుకు బుజ్జగింపులు చేసినా ప్రయోజనం లేకుండా పోతోంది. చేవెళ్ళ టికెట్ రంజిత్ రెడ్డికి బీఆరెస్ ముందుగా డిక్లేర్ చేసిన ప్పటికీ ఆ పార్టీని కాదంటూ అధికార కాంగ్రెస్‌లో చేరిపోయి ఆ పార్టీ నుంచి పోటీకి సిద్ధమయ్యారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పార్టీ మారుతున్నారని తెలిసి ఆయనను బల వంతంగా కేసీఆర్ దగ్గరికి తీసుకెళ్ళి బుజ్జగించినా.. ఆ తర్వాత బీజేపీలో చేరిపోయారు. ఆ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా మారిపోయారు. తనకు ప్రజాభిమానం ఇంకా మెండుగా ఉందని నిరూపించుకుంటే కొంతకాలం రాజకీయంగా నిలబడతారు. కానీ అక్రమాలు, ఆర్థిక కేసులు మాత్రం వదలవని గుర్తించాలి.

# కసబ్‌ను పట్టుకున్న పోలీసు ధీరుడు

- సదానంద వసంత్‌కు ఎన్ఐఎ డైరెక్టర్‌గా ప్రమోషన్

న్యూఢిల్లీ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):

మహారాష్ట్ర 'ఉగ్రవాద వ్యతిరేక దళం' అధిపతిగా ఉన్న సదానంద్ వసంత్ దాతెను 'జాతీయ దర్యాప్తు సంస్థ' ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్‌గా నియమిస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ పదవిలో ఉన్న దినకర్ గుప్తా ఈనెల 31న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో రాబోతున్న 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి వసంత్- 2026 డిసెంబరు 31 వరకు ఈ పదవిలో కొనసాగనున్నారు. 26/11 దాడిగా పేరొందిన ముంబయి పేలుళ్ల ఘటనలో కీలక ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, అబు ఇస్మాయిల్‌లను పట్టుకున్నది వసంతే. అప్పుడు ఆయన ముంబయి అదనపు పోలీసు కమిషనర్‌గా ఉన్నారు. ఉగ్రవాదులు విసిరిన గ్రనేడ్ పేలి.. కాళ్లూచేతులకు తీవ్రగాయాలై, చాలారక్తం కోల్పోయి తాను స్పృహతప్పి పడిపోయేంతవరకు దాదాపు గంటసేపు ఆయన వీరిద్దరినీ ఆనాడు వదల్లేదు. గ్రనేడ్ తునకలు శరీరాన్ని చీల్చినా వెనక్కి తగ్గకుండా కాల్పులు జరుపుతూ, సీనియర్ అధికారులకు ముఖ్యమైన సమాచారం చెబుతూ ఎదురుదాడి పనిని సులభతరం చేశారు. ఆనాటి సాహసోపేత చర్యకు గానూ ఆయన రాష్ట్రపతి పోలీసు పతకాన్ని కూడా అందుకున్నారు. ఉగ్రదాడుల కేసుల దర్యాప్తు నిపుణుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ముంబయి ఘటన అనంతరం ఉగ్రదాడుల నిర్మూలనకు ఎన్ఐఏ ఆవిర్భవించగా 16 ఏళ్ల తర్వాత ఇప్పుడు దాని పగ్గాలు ఆయన చేతికి దక్కాయి. అధునాతన ఆయుధాలను అలవోకగా వినియోగించగలిగే సామర్థ్యం ఉన్న వసంత్ దాతె.. మరాఠీలో ఒక పుస్తకం కూడా రాశారు. పేద కుటుంబానికి చెందిన ఆయన పుణెలో కొన్నాళ్లు దినపత్రికలు విక్రయించారు. 'జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం' (ఎన్‌డీఆర్ఎఫ్) అధిపతి అతుల్ కర్వాల్ స్థానంలో పీయూష్ ఆనంద్‌ను కేంద్రం నియమించింది. ఆనంద్ ప్రస్తుతం సీఐఎస్ఎఫ్ ప్రత్యేక డీజీగా ఉన్నారు. 'బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్, డెవలప్‌మెంట్' డైరెక్టర్ జనరల్‌గా రాజస్థాన్ క్యాడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఐపీఎస్ రాజీవ్ కుమార్ శర్మ నియమితులయ్యారు. ఎస్పీజీ అదనపు డైరెక్టర్ జనరల్‌గా ఎస్.సురేశ్‌ను నియమించారు.

# జగన్ పాలన దేశంలో ఓ చరిత్ర

**అర్హులందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చాం**
**ఇవ్వలేదని నిరూపిస్తే పోటీలో ఉండను**
**గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్**

విజయవాడ, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశ చరిత్రలోనే ఒక రికార్డని మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలకు కొడాలి నాని సవాల్ విసిరారు. అర్హత ఉండి ఇళ్ల స్థలం రాలేదని ఒక్కరితో చెప్పించిన ఎన్నికల్లో పోటీ చేయనని పేర్కొన్నారు. టీడీపీ హయాంలో గుడివాడలో కనీసం ఒక్క ఎకరా కూడా పేదలకు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే కొడాలి నాని గురువారం గుడివాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అర్హత ఉండి గుడివాడ నియోజకవర్గంలో ప్రభుత్వ సహాయం అందలేదు, ఇళ్ల స్థలాలు రాలేదని ప్రతిపక్షాలు ఒక్కరితో చెప్పించినా ఎన్నికల్లో పోటీ చేయనని తెలిపారు. 20 సంవత్సరాల పేదల ఇళ్ల స్థలాల అప్పును రూపాయి కట్టించుకొని రద్దు చేసిన చరిత్ర సీఎం జగన్‌ది అని పేర్కొన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రుణం రద్దుచేసి, పేదలకు పట్టా రిజిస్ట్రేషన్ చేశారని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని సవాల్ విసిరారు . సీఎం జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో లబ్ధిదారులను రుణ విముక్తులను చేస్తాం. వన్ టైం సెటిల్మెంట్ ద్వారా రుణాలన్నీ రద్దు చేసే బాధ్యత నాది. సీఎం జగన్ ది. జగన్ ప్రభుత్వ పాలన దేశ చరిత్రలోనే రికార్డు. స్వర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది. కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ప్రభుత్వ సాయాన్ని ప్రతి ఒక్కరికి అందించడాన్ని గర్వంగా భావిస్తున్నాం' అని తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ

- ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి
- అధికారం పోయినా బుద్ధిరాని బిఆర్ఎస్ నేతలు
- బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్

హైదరాబాద్, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భారాసను ఓడించి శిక్ష విధించినా ఆ పార్టీ నేతలు అహంకారాన్ని వీడటం లేదని భాజపా ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియంతృత్వాన్ని పాటించే వాళ్లు నీడను కూడా నమ్మరన్నారు. కేసీఆర్ కూడా ఎవరినీ నమ్మలేదని.. అందుకే రాజకీయ, మీడియా ప్రముఖులపై ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. కేంద్ర హోం శాఖ అనుమతి లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో హార్డ్ డిస్కులు, సమాచారాన్ని ధ్వంసం చేశారు. రెండో, మూడో ఫోన్ ట్యాపింగ్‌లు జరిగితే జరగవచ్చని కేటీఆర్ అంటున్నారు. దీనికి మూల కారకులు కేసీఆర్, కేటీఆర్ అని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి దీనిపై సీబీఐ విచారణ చేయించాలన్నారు. మద్యం కుంభకోణంలో కవిత పాత్ర ఉంది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల్లో ఆ కుటుంబానికి ప్రమేయం ఉందన్నారు. తెలంగాణ సంపదను దోచకున్న వారికి శిక్ష పడాలని ప్రజలు కోరుకుంటున్నారు. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కదలలేదు. సచివాలయానికి ఒక్కసారి కూడా వెళ్లలేదు. గత ప్రభుత్వంలో ప్రతి పథకంలో స్కామ్‌లు చేశారు.. కమిషన్లు తీసుకున్నారు. ప్రశ్నించే వారిని బెదిరింపులకు గురిచేశారు. నియంతృత్వ పోకడలతో పాలన సాగించారని లక్ష్మణ్ మండిపడ్డారు. కక్ష సాధింపులో భాగంగా పలువురిపై ఫోన్ ట్యాపింగ్ చేశారు. అసెంబ్లీ, ఉప ఎన్నికల సమయంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నించారు. ఈ కుంభకోణంలో కొంత మంది పోలీసు అధికారులు ఏ రకంగా అక్రమార్జనకు పాల్పడ్డారో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించింది. ఇది తీవ్రమైన నేరం అని లక్ష్మణ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. ఈ తరుణంలో పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ తరుణంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.. కేటీఆర్ మాటలను బట్టి.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బహిరంగంగానే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శించారు. ఈ రెండు పార్టీల పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. పోలీసులేమో నేతలు చెప్తే ఫోన్ ట్యాపింగ్ చేశామని అంటున్నారని.. కెటిఆర్ ఒక్కరిద్దరి ఫోన్లు ట్యాప్ అయ్యి ఉండొచ్చు అని మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకుండా.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటివి వాటిని తెర మీదకి తెస్తున్నారనే అనుమానం కల్గుతుందన్నారు. బీఆర్ఎస్ అవినీతి ఎక్కడ బయట పడతాది అనే అభద్రత భావంతో కేటీఆర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. ఉప ఎన్నిక ల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేసారంటూ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కి మూల కారణం కేసిఆర్ అని కాంగ్రెస్ చెప్తుందని.. దీని వెనకాల ఉన్న వారందరూ బయటికి రావాలంటే ఈ కేసును సీబీఐకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఎంక్వయిరీకి అప్పజెప్పి రేవంత్ లీకువీరుడు కాదు గ్రీకువీరుడు అని నిరూపించుకోవాలన్నారు.. తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందో లేదో విచారణ జరిపి తేల్చాలని డిమాండ్ చేశారు. ఇదిలాఉంటే.. ఇదే కేసు విషయంలో కీలక విషయాలను బయట పెట్టాలని రఘునందనరావు కూడా డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి కూడా తన ఫోన్ ను ట్యాపింగ్ చేశారని ఏకంగా డీజీపీకి ఫిర్యాదు చేశారు.

# మార్చి మాసాంతంలో సూరీడి ప్రతాపం

- వడగాలులు వచ్చే ఛాన్స్
- 9 రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం

హైదరాబాద్, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):

దేశంలో మార్చి ఆఖరి వారంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పరిస్థితులున్నాయి. వడగాలులకూ అవకాశాలున్నాయి. గతంలో మహారాష్ట్ర, బిహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనే మార్చి నెలలో 40 డిగ్రీలు నమోదయ్యేవి. ప్రస్తుతం దేశమంతటా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఆ మూడు రాష్ట్రాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా సహా మొత్తం 9 రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశాలు కొంతమేర ఉన్నాయి. ఈ విషయాన్ని అమెరికా శాస్త్రవేత్తల బృందం '÷-లకైమేట్ సెంట్రల్' వెల్లడించింది. ఈ బృందం 1970 నుంచి ఇప్పటివరకు భారతదేశంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతల తీరు తెన్నుల్ని విశ్లేషించింది. దీని ప్రకారం.. ఉత్తర భారతం సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

# రెండోరోజూ జగన్ యాత్ర

- భారీగా తరలివచ్చిన జనం

నంద్యాల, మార్చి 28 (పీపుల్స్ మోటివేషన్):

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల రణరంగంలోకి అడుగుపెట్టారు. మేమంతా సిద్ధం అంటూ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. మొదటి రోజే ఊహించని స్పందన వచ్చింది. బస్సు యాత్ర రెండో రోజు కూడా జోరుగా సాగింది. ఉదయం ఎర్రగుంట్ల ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో దాదాపు గంటకు పైగా మాట్లాడారు. అక్కడి నుంచి దీబగుంట్లకు చేరుకున్నారు. దీబగుంట్ల నుంచి నూనెపల్లి క్రాస్ దగ్గరకు చేరుకుని.. అక్కడ భోజన విరామం తీసుకున్నారు. సాయంత్రం నాలుగున్నరకు నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో మేమంతా సిద్ధం సభలో పాల్గొన్నారు. సభ తర్వాత.. పాణ్యం, సుగాలిమిట్ట, హుస్సేనాపురం, ఓర్వకల్, నన్నూర్, పెద్దటేకూరు, చిన్నకొట్టాల, నాగలాపురం మీదుగా పెంచికలపాడులో నైట్ క్యాంప్‌కు చేరుకున్నారు. జగన్ ప్రచారంలో ప్రజలు భారీగా పాల్గొన్నారు. అడుగడునా నీరాజనం పట్టారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । మార్చి । 29 । 2024



## ఉప్మా తినడం లేదా.. అయితే ఈ విషయాలు తెలుసుకోండి..!!



ఉప్మా అంటే చాలామంది ఎక్కువగా తినడానికి మక్కువ చూపించరు. అంతేకాకుండా ఇది ఒక డైట్ ఫుడ్ బ్రేక్ ఫాస్ట్ లలో చాలా సులువుగా చేసుకునేటువంటి టిఫన్లలో ఇది కూడా ఒకటి..అతి తక్కువ సమయంలోనే దీనిని తయారు చేయడం.. ముఖ్యంగా ఉదయం పూట అల్పాహారంగా తీసుకుంటూ ఉంటారు. కానీ ఇంట్లో తయారు చేసే ఉప్మాలో మాత్రం తినరు అలాగే హోటల్స్ లో ఇతరత్రా వాటిలో దొరికేటువంటి టిఫన్లను ఎక్కువగా తింటూ ఉంటారు. అయితే ఉప్మా తినడం వల్ల కలిగే పలు రకాల ప్రయోజనాలను తెలుసుకుందాం. అయితే ఉప్మాన తినడం వల్ల ఎముకలు చాలా దృఢంగా తయారవుతాయి.. గుండె మరియు ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండడానికి చాలా ఉపయోగపడుతుంది. ఉప్మాలో ప్రోటీన్స్ కూడా చాలా ఎక్కువగానే లభిస్తాయి.. దీని అతి తక్కువ నూనెతో తయారు చేయడం వల్ల ఆరోగ్యానికి సైతం హాని కలగకుండా ఉంటుందట. ఈ ఉప్మాలో శనగపప్పు, పెసరపప్పు ,పల్లీలు వంటివి వేసుకొని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు కలిగిస్తుంది.. వాతావరణం చల్లగా ఉన్న సమయంలో జరుగు జరం నుంచి ఉపశమనం పొందడానికి ఉప్మా అని చాలామంది సజెషన్ ఇస్తూ ఉంటారు. ఒక్కో ప్రాంతంలో ఒక్క విధంగా ఉపమాన సైత తయారు చేస్తూ ఉంటారు తెలుగు రాష్ట్రాలలో అయితే ఎక్కువగా క్యారెట్ బీన్స్ బటాని తదితరు కూరగాయలను సైతం ఎక్కువగా వేసుకొని చేస్తూ ఉంటారు.అందుచేతనే ఉప్మా తినడం వల్ల శరీరానికి అవసరమైనటువంటి పోషకాలు కూడా చాలా పుష్కలంగా లభించడమే కాకుండా సులువుగా జీర్ణక్రియ మెరుగుపడుతుందట. అలాగే బరువు తగ్గడంలో కూడా ఉప్మా చాలా సహాయపడుతుందని నిపుణులు తెలుపుతున్నారు. ఈ రకంగా అయినా సరే ఆరోగ్యానికి మేలు చేస్తుంది ఉప్మా అందుకే వారంలో కనీసం ఒక్కసారైనా సరే వీటిని చేసుకునే తినడం మంచిదని వైద్యుల సైతం తెలియజేస్తూ ఉన్నారు. మరి ఎవరైతే ఉప్మా తినకుండా ఉన్నారా వారు ఈ విషయం తెలుసుకొని తింటే ఆరోగ్యానికి మంచిది.

## ఆర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారా?



ఆర్థరైటిస్ సమస్య వయసుతో సంబంధం లేకుండా అందర్నీ వేధిస్తుంది. ఇది ఒక కీళ్ల సమస్య. ప్రస్తుతం ఈ వ్యాధి అన్ని వయసుల వారిని వేధిస్తోంది. అయితే ఈ సమస్య నుంచి బయటపడాలి అంటే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఆలస్యం చేయకుండా ఆర్థరైటిస్ పేషెంట్లు తమ ఆహారంలో ఏయే విషయాలను నివారించాలో తెలుసుకుందాం. తీపి పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు మరింత పెరుగుతాయి .తరచుగా కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే అధిక చక్కెర కంటెంట్ ఉన్న ఆహారాన్ని తినకూడదు. చాక్లెట్, మిఠాయి,తియ్యటి పానీయాలకు దూరంగా ఉండాలి. జంక్ ఫుడ్స్ ఆరోగ్యానికి చాలా హానికరం.శుద్ధి చేసిన ఆహార ధాన్యాలు జంక్ ఫుడ్స్ లో వినియోగిస్తారు. ఇది కీళ్ళనొప్పుల నొప్పి మరియు వాపును మరింత పెంచుతుంది. కీళ్లనొప్పులు ఉన్న రోగులు అలాంటి ఆహారాన్ని తినకుండా ఉండాలి.ఎక్కువ ఆల్కహాల్ తాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇది కాకుండా క్రమం తప్పకుండా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల ఆర్థరైటిస్ నొప్పి కూడా పెరుగుతుంది. ఇప్పటికే కీళ్లనొప్పులు ఉన్నవారికి, మద్యం సేవించడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతుంది.ఏదైనా అతిగా తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అలాంటప్పుడు ఉప్పు పరిమాణాన్ని కూడా తగ్గించాలి. ఆర్థరైటిస్ రోగులు ఆహారంలో ఉప్పును తక్కువ మోతాదులో చేర్చుకోవాలి.

# ప్రెగ్నెన్సీ సమయంలో డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే..


ప్రెగ్నెన్సీ అనేది ప్రతి మహిళ జీవితంలో ఒక మధురమైన సమయం. ఆ టైంలో ఏం తినాలి.. ఏం తినకూడదు.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఇలా ఎన్నో ఆలోచిస్తూ ఉంటారు. కడుపులోని బిడ్డ ఆరోగ్యంగా పుట్టేందుకు చాలా కేర్ తీసుకుంటారు. అయితే మామూలు సమయంతో పోలిస్తే ప్రెగ్నెన్సీ టైంలో తల్లికి మరియు కడుపులోని శిశువుకు అనేక పోషకాలు అవసరం అవుతాయి. అవన్నీ అందించాలంటే కచ్చితంగా డైట్ లో పోషకాహారం ఉండేలా చూసుకోవాలి. అయితే అటువంటి ఆహారాల్లో డ్రాగన్ ఫ్రూట్ ఒకటి.దీనిలో మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ తో పాటు విటమిన్ సి, విటమిన్ బి, ప్రోటీన్, ఫైబర్ వంటి పోషకాలు డ్రాగన్ ఫ్రూట్ లో మెండుగా ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్ ద్వారా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ కూడా పొందవచ్చు. ప్రెగ్నెన్సీ సమయంలో డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కడుపులోని శిశువు నాడీ వ్యవస్థ అభివృద్ధికి విటమిన్ బి12 ముఖ్యపాత్రను పోషిస్తుంది. అయితే డ్రాగన్ ఫ్రూట్ లో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుంది. అందువల్ల ప్రెగ్నెన్సీ టైంలో మహిళలు డ్రాగన్ ఫ్రూట్ ను కచ్చితంగా తీసుకునేందుకు ప్రయత్నించాలి.అలాగే ప్రెగ్నెన్సీ సమయంలో కొందరి మహిళలకు ఏ వాసన పడదు. ముఖ్యంగా పాలు తాగడానికి అస్సలు ఇష్టపడరు. అయితే పాలకు బదులుగా డ్రాగన్ ఫ్రూట్ ను తీసుకుంటే అందులో ఉండే క్యాల్షియం దీని ద్వారా భర్తీ చేయవచ్చు. డ్రాగన్ ఫ్రూట్ లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజు తీసుకుంటే జీర్ణవ్యవస్థ చురుగ్గా సాగుతోంది. అజీర్తి, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు వేధించకుండా ఉంటాయి. ప్రెగ్నెన్సీ టైంలో ఎక్కువ శాతం మంది రక్తహీనత బారిన పడుతుంటారు. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు డ్రాగన్ ఫ్రూట్ సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్ లో ఉండే ఐరన్ హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది.



రక్తహీనతను తరిమి కొడుతుంది. అంతే కాదు డ్రాగన్ ఫ్రూట్ రోగ నిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. బాడీని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది మరియు చర్మాన్ని కాంతివంతంగా సైతం మెరిపిస్తుంది.

## రన్నింగ్‌లో ఏది మంచిదో మీకు తెలుసా..?

ఈ రోజుల్లో ఆరోగ్య స్పృహ ఉన్నవారు ఉదయాన్నే లేచి ఇంటి బయట పరిగెత్తడం కంటే ఇంటి లోపల లేదా జిమ్‌లో ట్రెడ్‌మిల్‌పై పరిగెత్తడానికి ఇష్టపడతారు. ట్రెడ్‌మిల్,



అవుట్‌డోర్ రన్నింగ్‌లో ఏది మంచిదో మీకు తెలుసా? ఈ రెండింటికీ ఏమైనా తేడా ఉందా లేదా? నేను జిమ్‌కి వెళ్లాలా లేక ఫీల్డ్‌కు వెళ్లాలా అనే సందిగ్ధంలో మీరు కూడా ఉంటే మీ గందరగోళానికి పరిష్కారం తెలుసుకోండి. ట్రెడ్‌మిల్,బయట పరుగెత్తడం మధ్య సాధారణ పోలికను ఇప్పుడు చూద్దాం. ట్రెడ్‌మిల్‌లోని గాలి పీడనంనుండి రాదు కాబట్టి ఈ పరుగు పద్ధతి కొంచెం తేలికగా అనిపిస్తుంది. బహిరంగ ప్రదేశంలో రన్ చేస్తున్నప్పుడు ముందు నుండి గాలి ఒత్తిడి ఉంటుంది. ఇది పరుగుని కష్టతరం చేస్తుంది. ఇక్కడ మీకు కొన్ని అనుకూల చిట్కాను అందిస్తున్నాం. మీ ట్రెడ్‌మిల్‌ను 1% వంపులో ఉంచడం వలన కొండను అధిరోహించిన అనుభూతి కలుగుతుంది. ఇది మీ శక్తిని పెంచుతుంది. మీ హృదయాన్ని బలపరుస్తుంది. రెండు పద్ధతులు మీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వ్యాయామం చేసేటప్పుడు మీరు పీల్చే ఆక్సిజన్ పరిమాణం, శక్తిని సృష్టించే శక్తితో నింపడం ట్రెడ్‌మిల్‌పై, బయట పరుగెత్తడానికి సమానమని పరిశోధన కనుగొంది. ట్రెడ్‌మిల్‌పై అదే వేగంతో పరిగెత్తే వారి కంటే ఇంటి వెలుపల నిర్దిష్ట వేగంతో పరిగెత్తే వ్యక్తులు 5% ఎక్కువ కేలరీలు బర్న్ చేస్తారని ఓ పరిశోధన కనుగొంది. అందువల్ల ఇంటి వెలుపల పరిగెత్తడం బరువు తగ్గడానికి మరింత సరైనదిగా పరిగణించబడుతుంది. ఖచ్చితంగా ట్రెడ్‌మిల్ కీళ్లకు మంచిది, ఎందుకంటే ఇది మెరుగైన షాక్ శోషణను ఇస్తుంది. సరళంగా చెప్పాలంటే ట్రెడ్‌మిల్ ఎక్కువ నొప్పులను గ్రహించగలదు. నొప్పుల ప్రభావం కీళ్ళు, చీలమండల వరకు చేరడానికి అనుమతించదు. అయితే ఇంటి బయట రోడ్డుపై ఈ నొప్పి నేరుగా కీళ్లపై పడటం వల్ల కొంతమందిలో కీళ్ల నొప్పులు వచ్చే అవకాశాలు ఎక్కువ.

## లోబీపీతో ఇబ్బందిపడుతున్నారా..!

ప్రస్తుత రోజుల్లో జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా రక్తపోటు సమస్య వేగంగా పెరుగుతోంది. శరీరం సాధారణ రక్తపోటు 120/80ఎఎంస్త్ర ఉండాలి. కానీ అది 90/60ఎఎంస్త్ర కంటే తక్కువగా ఉంటే అది తక్కువ రక్తపోటు గా పరిగణించబడుతుంది. ఈ స్థితిలో తల తిరగడం, కళ్ల ముందు చీకటి, తలనొప్పి, వాంతులు-వికారం, అలసట, బలహీనత వంటి లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. సరైన సమయంలో బీపీని నియంత్రించుకోకపోతే గుండెపోటు, పక్షవాతం వంటి ప్రమాదకరమైన, ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయి. ఇటువంటి పరిస్థితిలో కొన్ని ఆయుర్వేద నివారణలు తక్కువ రక్తపోటును నియంత్రించడంలో మీకు సహాయపడతాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..! కల్లు ఉప్పు: రక్తపోటు తక్కువగా ఉంటే మీరు దానిని నియంత్రించడానికి కల్లు ఉప్పును ఉపయోగించవచ్చు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. అకస్మాత్తుగా బీపీ తగ్గితే అర టీస్పూన్ కల్లు ఉప్పును గ్లాసు నీటిలో కలిపి తాగితే పరిస్థితి అదుపులో ఉంటుంది. తులసి ఆకులు: తక్కువ రక్తపోటు సమస్యలో తులసి ఆకులు ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. బీపీని నియంత్రించే విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉండే ఈ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో బీపీ తక్కువగా ఉంటే 4-5 తులసి ఆకులను నమలడం వల్ల తక్షణ ఉపశమనం పొందవచ్చు.నల్ల మిరియాలు: తక్కువ రక్తపోటు సమస్యను వదిలించుకోవడానికి నల్ల మిరియాలు ఉపయోగించడం కూడా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. తక్కువ, అధిక ద్వీ పరిస్థితులలో ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. మీ రక్తపోటు అకస్మాత్తుగా తగ్గినట్లయితే గోరువెచ్చని నీటిలో ఎండుమిర్చి కలపండి. తినండి. రోజుకు రెండు గ్రాముల కంటే ఎక్కువ ఎండుమిర్చి తినకూడదు. అశ్వగంధ: అశ్వగంధ అనేక రకాల సమస్యలలో ఉపయోగించబడుతుంది. బిపి తక్కువగా ఉన్నప్పటికీ అశ్వగంధ వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే పోషకాలు, గుణాలు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా అశ్వగంధ పొడిని కలుపుకుని తాగితే బీపీ అదుపులో ఉంటుంది.


## కాల్చిన మొక్కజొన్నలను తింటే క్యాన్సర్ వస్తుందా ?

వర్షాకాలం రావడంతోనే.. మార్కెట్లో మొక్కజొన్నలు దర్శనమిస్తాయి. ఓ పక్క వర్షం పడుతూ ఉంటే.. అప్పుడే బొగ్గులపై కాల్చిన కంకులను వేడి వేడిగా తింటూ.. ఆ వెదర్ ను ఎంజాయ్ చేస్తూ ఉంటారు. తెల్ల మొక్కజొన్న, ఎర్రమొక్కజొన్నలతో పాటు.. స్వీట్ కార్న్ లు కూడా ఈ సమయంలోనే వస్తాయి. మొక్కజొన్నల్లో పిండి పదార్థం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్ కూడా లభిస్తుంది. ఇంకా ఎన్నో పోషకాలు కూడా ఉన్నాయి. సీజన్ వారీగా వచ్చే మొక్కజొన్నను తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. కంటిచూపును మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో, జీర్ణశక్తిని పెంచడంలో, మలబద్ధకాన్ని తగ్గించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో, క్యాన్సర్ బారిన పడకుండా కాపాడటంలో మొక్కజొన్న కంకులు సహాయపడుతాయి.కాగా.. నిప్పులపై కాల్చి తినే మొక్కజొన్నలకు రుచి ఎక్కువంటారు. నిజంగానే వాటి రుచే వేరు. అందుకే ఎక్కువమంది వీటిని తినేందుకే మొగ్గుచూపుతారు. ఉడికించడం వల్ల మొక్కజొన్న గింజల్లో ఉండే తీపి తగ్గిపోతుంది. అందుకే కాల్చిన కంకులనే తినడానికి ఇష్టపడతారు. రోడ్ల పక్కన, దూరప్రాంతాలకు వెళ్లేటపుడు హైవేల పక్కన అప్పటికప్పుడు కాల్చిన మొక్కజొన్నలను అమ్ముతుంటారు. అయితే కాల్చిన మొక్కజొన్నలను తింటే ఆరోగ్యానికి హాని జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. చైనా దేశ శాస్త్రవేత్తలు ఇటీవల 405 మంది పిల్లలపై జరిపిన పరిశోధనలో ఈ విషయాలు వెల్లడయ్యాయట. వరుసగా 16 రోజుల పాటు పిల్లలకు కాల్చిన మొక్కజొన్న కంకులను పెట్టి.. వారిపై పరిశోధనలు చేశారు. కాల్చిన కంకులను తినడం వల్ల దంతాలపై ఉండే ఎనామిల్ దెబ్బతింటుందని నిపుణులు తెలియజేశారు. కంకులను కాల్చడం వల్ల వాటి నుంచి ఫ్లోరిన్ అనే పదార్థం ఎక్కువగా విడుదలై.. అది దంతాలపై ఉండే ఎనామిల్ ను దెబ్బతీస్తుందని నిపుణులు తెలియజేశారు. శరీరంలో కూడా చెడు కొలెస్ట్రాల్ పెరిగి మంచి కొలెస్ట్రాల్ తగ్గుతుంది. శరీరంలో ఉండే కణాలు క్యాన్సర్ కణాలుగా మారే అవకాశం కూడా ఉన్నట్లు పరిశోధకులు తెలిపారు. శరీరంలో ఫ్రీ రాడికల్స్ స్థాయిలు పెరిగి.. క్యాన్సర్ తో పాటు వివిధ రకాల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని కూడా వెల్లడించారు. కాబట్టి వీలైనంత వరకూ కాల్చిన కంకులను తినకపోవడమే ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు. ఉడికించిన మొక్కజొన్న తినడం వల్ల ఆరోగ్యానికి మంచే జరుగుతుంది తప్ప ఎలాంటి అనారోగ్యం ఉండదంటున్నారు. ఎప్పుడైనా ఒకసారి కాల్చిన మొక్కజొన్నలను తినవచ్చుట.



## 4 గంటలకు నిద్ర లేవడం వల్ల ఏం జరుగుతుందో తెలుసా..?

మారిన మన జీవన విధానం కారణంగా అలాగే ఉద్యోగరీత్యా మనలో చాలా మంది ఆలస్యంగా నిద్రిస్తున్నారు. దీంతో వారు ఆలస్యంగా మేల్కొంటున్నారు. పూర్వకాలంలో త్వరగా నిద్రించి ఉదయం 4 లేదా 5 గంటల లోపే నిద్రలేచి వారి పనులు వారు చేసుకునే వారు. కానీ నేటి తరుణంలో చాలా మంది రాత్రి 11 నుండి 12 వరకు మేల్కొని ఉండి ఆలస్యంగా నిద్రపోతున్నారు. అలాగే చాలా మంది నిద్రలేమి కారణంగా రాత్రి ఎప్పటికో నిద్రిస్తున్నారు. దీంతో ఉదయం పూట అలస్యంగా మేల్కొంటున్నారు. అయితే ఉదయం పూట ఆలస్యంగా మేల్కొనడం వల్ల మనకు నష్టమే తప్ప ఎటువంటి లాభం ఉండదని అదే త్వరగా నిద్రించి త్వరగా మేల్కొనడం వల్ల మన ఆరోగ్యానికి, అందానికి ఎంతో మేలు కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.ఉదయం పూట త్వరగా లేవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు తెలిస్తే అందరూ ఉదయం త్వరగా మేల్కొంటారని నిపుణులు చెబుతున్నారు. అసలు ఉదయం పూట మనం ఎందుకు త్వరగా లేవాలి%ా% ఉదయం పూట త్వరగా మేల్కొనడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఉదయం త్వరగా మేల్కొవడం వల్ల మన పనితీరు మెరుగుపడుతుంది. అలాగే ఉదయం త్వరగా లేవడం వల్ల మన జీవితంలో అభివృద్ధి ఉంటుంది. మనం విజయం వైపు అడుగులు వేయగలుగుతాము. మన ఆలోచనా విధానం మారుతుంది. మనం మరింత తెలివిగా ఆలోచించగలుగుతాము. మనం పని చేసుకోవడానికి తగినంత సమయం లభిస్తుంది. అదే విధంగా ఉదయం పూట త్వరగా లేవడం వల్ల మనం చక్కటి అల్పాహారాన్ని తీసుకోగలుగుతాము. రోజంతా ఉత్సాహంగా ఉండగలుగుతాము. అలాగే త్వరగా మేల్కొవడం వల్ల శరీరానికి తగినంత నిద్ర లభిస్తుంది. అలసట దరి చేరకుండా ఉంటుంది. అంతేకాకుండా ఉదయం త్వరగా లేవడం వల్ల మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఒత్తిడి మన దరి చేరకుండా ఉంటుంది. ఉదయం పూట త్వరగా లేవడం వల్ల మనం పని చేసే చోటుకు త్వరగా చేరుకోగలుగుతాము. దీంతో ట్రాఫిక్ బాదలు కూడా ఉండవు. అలాగే ఉదయం పూట త్వరగా లేవడం వల్ల మనం వ్యాయామం చేయడానికి తగినంత సమయం ఉంటుంది. శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారవగలుగుతాము.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఇంకొన్నినెలలు కాస్తా ఓపిక పట్టండి

## రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్‌పై దిల్‌రాజు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజును హైదరాబాద్‌లో ఫ్యాన్స్ గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. ఈ వేడుకకు సినీ పరిశ్రమకు చెందిన ఎందరో సెలబ్రిటీలు హాజరై, రామ్ చరణ్ గొప్పతనాన్ని చెప్పుకొచ్చారు. ఈ వేడుకకు ప్రస్తుతం రామ్ చరణ్‌తో 'గేమ్ చేంజర్' సినిమా నిర్మిస్తోన్న నిర్మాత దిల్ రాజు కూడా హాజరయ్యారు. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత రామ్ చరణ్ చేస్తున్న చిత్రం కావడంతో.. 'గేమ్ చేంజర్' సినిమాపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని, అందుకే సినిమా ఆలస్యం అవుతుందని దిల్ రాజు ఈ కార్యక్రమంలో వెల్లడించారు. ఇంకా మెగా ఫ్యాన్స్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'మీ ఓపికకు పరీక్ష పెడుతున్నాం. ఇంకొంత కాలం ఓపిక పట్టాల్సిందే. ఒక తుపాను వచ్చే ముందు ప్రశాంతమైన వాతావరణం ఎలా ఉంటుందో.. అలా కాస్త సైలెంట్‌గా ఉండక తప్పదు. ఎందుకంటే, రామ్ చరణ్ ఇప్పుడు మెగా పవర్‌స్టార్ కాదు.. గ్లోబల్ స్టార్. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత చరణ్ నుండి వస్తున్న సినిమా కాబట్టి.. ఆ స్థాయిని మించేలా 'గేమ్ చేంజర్'ని శంకర్ తీర్చిదిద్దుతున్నారు. మరో రెండు నెలల్లో షూటింగ్ అంతా పూర్తవుతుంది. ఆ తర్వాత ఐదు నెలల్లో సినిమాను రిలీజ్‌కు తీసుకొస్తాం. చరణ్ బర్త్‌డే స్పెషల్‌గా 'జరగండి జరగండి' పాటని విడుదల చేశాం. ఈ సాంగ్‌లో చూసింది చాలా తక్కువ. అంతా దాచిపెట్టాం. థియేటర్లలో ఈ పాట చూసి ప్రేక్షకులు తప్పకుండా డ్యాన్స్ చేస్తారు. ఇంకొన్ని నెలలు కాస్త నన్ను తిట్టుకోకుండా ఓపిక పట్టండి. 'దిల్ మామా.. మాకొక అప్‌డేట్ ఇవ్వు' అంటూ మీరు పెట్టే కామెంట్స్ అన్ని చూస్తూనే ఉన్నా. ఇకపై ఈ సినిమాకు సంబంధించి ఎటువంటి అప్‌డేట్ అయినా.. శంకర్ ఇవ్వమంటే ఇస్తా తప్పితే ఎలాంటి లీకులు ఇవ్వలేను' అని దిల్ రాజు చెప్పుకొచ్చారు.







# గీత గోవిందం కాంబోలో ఫ్యామిలీ స్టార్

'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్ రిలీజ్ వేడుకలో చిత్ర దర్శకుడు పరశు రామ్, నిర్మాత దిల్‌రాజు సందడి చేశారు. నగరంలోని శ్రీరాములు థియేటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ అభిమానులతో కలిసి ట్రైలర్ వీక్షించారు. అనంతరం చిత్రాన్ని ఉద్దేశించి దర్శకుడు పరశురామ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫ్యామిలీ స్టార్' విడుదలయ్యాక.. ఈ చిత్రాన్ని, ఇందులోని నటీనటులను తెలుగు ప్రేక్షకులు కొన్నేళ్లపాటు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ.. గీత గోవిందం' కాంబోలో వస్తోన్న చిత్రమిది. ఆ స్థాయిలో వినోదం ఉండనుంది. ÷ట్స్, కామెడీ, భావోద్వేగాలు అన్నీ కలిపిన పక్కా సమ్మర్ ఎంటర్‌టైనర్ ఇది. ఒక కుటుంబాన్ని ఉన్నతస్థాయికి తీసుకువెళ్లే ప్రతీ మనిషి ఫ్యామిలీ స్టారే. ఈ సినిమా చూశాక చాలామంది ఫ్యామిలీస్టార్స్‌లా మారతారు. నన్ను దిల్‌రాజుగా మార్చిన 'దిల్' సినిమా ఏప్రిల్ ఐదో తేదీనే విడుదలైంది. దాదాపు 21 ఏళ్ల తర్వాత అదే డేట్‌లో ఈ సినిమా రానుంది. యూనివర్సల్ కంటెంట్‌తో వస్తోన్న చిత్రమిది. తప్పకుండా అందరూ ఎంటర్‌టైన్ అవుతారని అన్నారు. తిరుపతిలో ట్రైలర్ రిలీజ్ సెలబ్రేషన్స్ చేయనున్నట్లు చెప్పారు.

# నేడు టిల్లు స్క్వేర్ విడుదల

## అనుపమ గ్లామర్ డోస్ పెంచడంతో ఉత్కంఠ

అందరి చూపులు ఇప్పుడు అనుపమ పరమేశ్వరన్ పైనే వున్నాయి. ఆమె నటించిన 'టిల్లు స్క్వేర్' సినిమా శుక్రవారం విడుదలవుతోంది. ఈమధ్యకాలంలో అనుపమకు పెద్ద బ్రేక్ అయితే ఏమీ రాలేదు, అలాగే పెద్ద సినిమాల ఆఫర్స్ కూడా లేవు. అనుపమ మంచి ప్రతిభ కల నటి, తెలుగులో తన గొంతుకు తనే డబ్బింగ్ చెప్పుకునే నటీమణుల్లో అనుపమ ముందుంటారు. ఈ 'టిల్లు స్క్వేర్' లో సిద్దు జొన్నలగడ్డ పక్కన కథానాయికగా నటించింది. ఇంతకు ముందు సిద్ధు నటించిన 'డీజే టిల్లు' పెద్ద విజయం సాధించటం, ఆ సినిమాకి ఇది సీక్వెల్ గా రావటం, ఈ సినిమాకి లాభదాయకం అని అంటున్నారు. ఇక ఇంతవరకు అన్ని సినిమాలలో అనుపమ తన నటనతో ఎక్కువమంది ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. సామజిక మాధ్యమాల్లో కూడా ఆమెకి విశేషమైన పేరు వుంది, అందుకే ఆమెకి చాలా ఎక్కువమంది ఫాలోవర్స్ కూడా వున్నారు. ఇన్‌స్టాగ్రామ్ లో ఆమెకి 16 మిలియన్ ఫాలోవర్స్ వున్నారంటే మాటలు కాదు. అనుపమ గ్లామరస్ నటి కూడా, కానీ ఆమె ఎప్పుడూ పరిధి దాటకుండా ఇంతవరకు అన్ని సినిమాలలో కనిపించింది. మరి ఏమైందో ఏమో కానీ, 'టిల్లు స్క్వేర్' లో ఈ గ్లామర్ డోసు అనుపమ కావాలనే ఎక్కువ చేశారు అని అటు సామాజిక మాధ్యమాల్లో, ఇటు పరిశ్రమలో టాక్ నడుస్తోంది. విడుదలైన ఈ సినిమా ప్రచార వీడియోల్లో చూస్తే అందులో అనుపమ ఇంతకు ముందు చేసిన సినిమాలతో పోలిస్తే ఈ సినిమాలో గ్లామర్ డోసు బాగా పెంచినట్టు కనపడుతోంది. అయితే ఆమె అభిమానులు చాలామంది ఆమెని అలా చూసి బాగా హర్ట్ అయ్యారు అని ఆమె సామాజిక మాధ్యమాల్లో వాళ్ళు పెట్టిన కామెంట్స్ చూస్తేనే అర్థం అయిపోతోంది. ఆమె ఎందుకు ఈ సినిమా చేసినట్టు, కేవలం తనకి పెద్ద ప్రాజెక్టులు రావటం లేదని ఈ సినిమా ఒప్పుకున్నారు అనే టాక్ కూడా ఒకటి పరిశ్రమలో




నడుస్తోంది.కొన్ని రోజుల క్రితం 'టిల్లు స్క్వేర్' ప్రచారానికి అనుపమ వచ్చినప్పుడు ఆమెకి విశేష స్పందన వచ్చింది. అలాగే ఎక్కువమంది ఆమె ఈ ప్రచార చిత్రాలలో కన్పించిన ఆ ముద్దు సన్నివేశం, గ్లామర్ డోసు పెంచారా లాంటి వీటిపై ప్రశ్నలు అడిగారు. అదే సమావేశంలో ఆమె 'టిల్లు స్క్వేర్' సినిమా ప్రచారాలు ఇక మిస్ అవును, అన్నిటికీ వస్తాను అని చెప్పారు. కానీ ఆసక్తికరం ఏంటంటే నిన్న జరిగిన ఆ సినిమా ప్రీ విడుదల వేడుకకి ఆమె డుమ్మా కొట్టారు. మిస్ అయ్యారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com